ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -153 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 7 సెప్టెంబర్ 2025

# యూరియా కొరత లేదు

## ఎరువుల లభ్యతపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్...

**ఎరువుల పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష**
**కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహణ**
**రాష్ట్రంలో 77 వేల టన్నులకు పైగా నిల్వలు**
**త్వరలో రాష్ట్రానికి మరో 56 వేల టన్నులు**
**క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు ఆదేశం**

సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలో రైతులు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదని, వాటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై ఆయన శనివారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎరువుల నిల్వలపై సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనికి అదనంగా, రేపు (ఆదివారం) కాకినాడ పోర్టుకు చేరుకోనున్న నౌక ద్వారా మరో 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. రాబోయే 10 రోజుల్లో అదనంగా మరో 41 వేల టన్నుల ఎరువుల నిల్వలు రాష్ట్రానికి రానున్నాయని వెల్లడించారు. దీంతో ఎరువుల కొరత అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఎరువుల సరఫరా వ్యవస్థలో ఎలాంటి లోపాలు ఉండకూడదని నొక్కిచెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది నుంచి జిల్లా కలెక్టర్ల వరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులకు ఎరువులు సక్రమంగా అందుతున్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.



# ట్రంప్‌కు మోడీ మరో షాక్?

## - ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్):** మెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా మిగతా2లో...

# ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

## • ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్)::** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ మిగతా2లో...



# మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్

## - ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసేందుకు అనుమతి

**విజయవాడ, సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్)** మద్యం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు 5 రోజులపాటు- మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మిగతా2లో...

# రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించాకే శ్లాబులు

**జీఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ**
**ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి**



2లో



# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

## మంత్రి లోకేశ్ స్పష్టం

**అమరావతి, సెప్టెంబర్ 06:** రానున్న 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు-.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు- తెలిపారు. సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను విద్య, ఐటీ-శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు మిగతా2లో...

# ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

## - కోటి రూపాయల కలశం తస్కరణ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 06:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ-వీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా మిగతా2లో...

# మాతృభాషతో చదువు, ఉద్యోగాల అనుసంధానం

**అప్పుడే ఇంగ్లీష్ వ్యామోహం తగ్గుతుంది**
**తూమాటి దోణప్ప వర్ధంతి కార్యక్రమంలో వెంకయ్య**



**విజయవాడ, సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్):** చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మిగతా2లో...

# యూరియాపై 9న అన్నదాత పోరు

**వైసిపి కోఆర్డినేటర్ సజ్జల వెల్లడి**



2లో

ప్రజా రిపబ్లిక్



# బై.. బై.. గణేషా



**హైదరాబాద్, సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్):**హైదరాబాద్ నగరంలో గణేష్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగుతోంది. దారులన్నీ గణపయ్య విగ్రహాలతో హుస్సేన్ సాగర్ వైపు పయనమయ్యాయి. గణపయ్య భక్తులు ఆటపాటలతో శోభాయాత్రాలో పాల్గొంటున్నారు. గణేష్ నిమజ్జనం వేళ నగరమంతా సందడి వాతావరణం నెలకొంది. నగరంలో అత్యంత విశిష్టత కలిగిన ఖైరతాబాద్ మహా గణపతి శోభాయాత్ర ఈ ఉదయం ప్రారంభమైన విషయం తెలిసిందే. వేలాది మంది భక్తులు శోభాయాత్రలో పాల్గొనగా బడా గణేషుడు హుస్సేన్ సాగర్ కు తరలివెళ్లాడు.గణేష్ శోభా యాత్ర కన్నుల పండుగగా జరిగింది. భగభగ మండుతున్న భానుడి ని కూడా లెక్కచేయకుండా బడా గణేష్ శోభాయాత్రలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల కోలాహలం మధ్య గణనాథుడు ఎన్టీఆర్ మార్గంలోని క్రేన్ నంబర్ 4 వద్దకు చేరుకున్నారు. అన్ వెల్డింగ్ పనుల అనంతరం ఖైరతాబాద్ మహా గణపతి గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. బై బై గణేషా అంటూ భక్తులు వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

# ట్రంప్‌కు మోడీ మరో షాక్?

(మొదటి పేజీ తరువాయి)

యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు-ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు- తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు- ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఈరోజు సాయంత్రం రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి మిథున్ రెడ్డి విడుదల అయ్యారు. ఎంపీ మిథున్‌రెడ్డి రెగ్యులర్ బెయిల్‌పై ఎనిమిదో తేదీన విచారణ జరగనుంది. ఎంపీ మిథున్ రెడ్డికి రాజమండ్రి సెంట్రల్ జైలులో సకల మర్యాదలూ జరుగుతున్నాయి. ఆయన ఉండే జైలు గదిలో 8 ఫ్యాన్లు, జైలుకు వచ్చిన మూడో రోజు నుంచే కూలర్, మినరల్ వాటర్, మంచం, టేబుల్, కుర్చీలు, దుప్పట్లు- మార్చడానికి.. గది శుభ్రం చేయడానికి ఖైదీలు, దోమలు రాకుండా కిటికీలకు దోమ తెరలు సైతం ఏర్పాటు- చేయబడ్డాయి. కోర్టు ఆదేశాలకు మించి అధికారులు సౌకర్యాలు కల్పిస్తున్నారు. వారంలో ఆదివారం తప్ప మిగతా ఆరు రోజులు కుటుంబీకులు, స్నేహితులు, న్యాయవాదులను మిథున్ రెడ్డి కలుస్తున్నారు.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు- వివరించారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారని, ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారని యువతులు హర్షం వ్యక్తంచేశారు. పేద కుటు-ంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.

# ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

(మొదటి పేజీ తరువాయి)



భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ... ఆగస్టు 2న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్స్‌లో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దుస్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు- నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు. అప్పుడు నిర్లక్ష్యం కారణంగా పోలీసులను కూడా సస్పెండ్ చేశారు. ఇప్పుడు దొంగతనం సంఘటన వెలుగులోకి వచ్చింది.

# రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించాకే శ్లాబులు

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్):**జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు- తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు.ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ- కొత్త రేట్లు- సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

# మాతృభాషతోచదువు, ఉద్యోగాల అనుసంధానం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. తద్వారా మన మాతృభాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు సగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్థంతి సందర్భంగా విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్తలైన చెన్నపురి తెలుగు అకాడమీ సభ్యులు తూమాటి సంజీవరావు, తిరునగరి భాస్కర్‌తో పాటు- పుస్తకంలోని వ్యాసాలు అందించిన రచయితలకు అభినందనలు తెలిపారు. మన జీవన విధానంలో మాతృభాష ఆయువుపట్టు- అని.. తెలుగు సంప్రదా యాలను పునరుజ్జీవం చేయాలని పిలుపునిచ్చారు. జానపద సాహిత్యం మొదలుకుని, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి తదితర విభాగాల్లో ఆచార్య దొణప్ప చేసిన కృషి మహోన్నతమైందని... సాహితీ సవ్యసాచిగా, సాహితీ కృషీవలుడిగా పేరు పొందారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా దొణప్పని నియమించిన సందర్భంలో తాను అప్పటి సీఎం ఎన్టీఆర్‌ను ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది మహనీయుల కృషి ఫలితంగా... కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చినా, తెలుగు వెలుగులు భావితరాలకు అందకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన తెలుగు హోదా ఫలాలు భవిష్యత్ తరాలకు అందేందుకు తెలుగు వారంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# యూరియాపై 9న అన్నదాత పోరు

## వైసిపి కోఆర్డినేటర్ సజ్జల వెల్లడి

**అమరావతి, సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపా రు. యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సిఎం చంద్రబాబు మాట్లాడతారా? అని ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. తాడేపల్లిలో ఈ నెల 9 న వైఎస్ఆర్‌పి అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, యూరియా కొరత, రైతాంగ సమస్యలపై నిరసనలకు పిలుపునిస్తున్నామని తెలియజేశారు. ఆర్డివో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'అన్నదాత పోరు' పోస్టర్ ని ఆవిష్కరించనున్నామని పేర్కొన్నారు. తొక్కుతాం, నారతీస్తామంటూ రైతులను బెదిరిస్తారా? అని రైతులంటే ఎపి సిఎంచంద్రబాబు నాయుడుకు ఎందుకంత చిన్నచూపు?అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ మెడలు వంచుతామని, రైతులకు యూరియా సరఫరా చేసే వరకు పోరాటం చేస్తామని సజ్జల హెచ్చరించారు. 9న ఆర్ డివొ కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపడతామని అన్నారు. యూరియాను టిడిపి నేతలే బ్లాక్ మార్కెట్ కు తరలించుకున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

# గణేష్ ఉత్సవాల బందోబస్తు ఓ అనుభవం

- ఏ పండగ అయినా తొక్కిసలాట రాకుండా చూస్తాం
- ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబద్ సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్):**గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం 13వ సారి అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నాలుగో సారి అని సివి ఆనంద్ తెలిపారు. శనివారం నేషనల్ పోలీస్ అకాడమీ నుండి 170 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్‌తో ముఖాముఖిగా మాట్లాడారు. సివి ఆనంద్ హైదరాబాద్ నగరంలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తన అనుభవాన్ని పంచుకున్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన, విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని,



అందుకే పండుగల నిర్వహణ చాలా ముఖ్యమని వివరించారు. గణేష్ ఉత్సవాలకు పోలీసులు బందోబస్తు ఎలా నిర్వహిస్తారో వివరిస్తూ, ఈ ఏడాది నిమజ్జనం కోసం చివరి రోజున సుమారు 25,000 విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని ఆనంద్ పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఈ ఉత్సవానికి ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా భద్రత కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు. గణేష్ ఉత్సవం, మిలాద్ ఉన్ నబీ, బోనాలు, దసరా నవరాత్రులు, హనుమాన్ ర్యాలీ, శ్రీ రామనవమి ర్యాలీ వంటి పండుగల సందర్భంగా తొక్కిసలాటలు జరగకుండా హైదరాబాద్ పోలీసులు తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళిక, సన్నాహాలు, వ్యూహాలు మరియు ఇతర చర్యల గురించి ఒక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆన్‌లైన్ అనుమతి ఫారాలు, విగ్రహాలకు జియోట్యాగింగ్, డ్రోన్‌లు, యాప్‌లు, సిసిటివిల వాడకం, అలాగే మల్టీ-ఏజెన్సీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వంటి సాంకేతికతను పోలీసులు ఎలా వినియోగిస్తున్నారో కూడా కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రామ్ నివాస్ సేపట్, ఐపీఎస్, కల్మేశ్వర్ సింగేన్వార్, ఐపీఎస్ మరియు పుష్ప, డీసీపీ, పాల్గొన్నారు.

# ఎట్టకేలకు తాడిపత్రికి చేరుకున్న పెద్దారెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్):**అనంతపురం జిల్లా తాడిపత్రికి వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేరుకున్నారు. 15 నెలల తర్వాత పెద్దారెడ్డి సొంత ఇంటికి చేరుకున్నారు. ఎన్నికల సమయంలో ఘర్షణల కారణంగా ఆయన తాడిపత్రికి దూరంగా ఉంటున్నారు. సుప్రీం అనుమతులతో పెద్దారెడ్డి తాడిపత్రి చేరుకున్నారు. ఆయన ఇంటి వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు- చేశారు. తాడిపత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పికెట్ ఏర్పాటు- చేశారు. తిమ్మంపల్లిలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పెద్దారెడ్డి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఓడినా గెలిచినా ప్యాక్షనిజం చేస్తామని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆయనను తాడిపత్రికి రాకుండా టిడిపి కార్యకర్తలు అడ్డుకుంటు-న్నారు. హైకోర్డు ఆర్డర్స్ ఉన్నప్పటి తనని తాడిపత్రి రానివ్వడంలేదని కేతిరెడ్డి ఘాటు- విమర్శలు చేసిన విషయం తెలిసిందే. గతంలో తాడిపత్రికి కేతిరెడ్డి వచ్చినప్పుడు పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తులు ఆయన ఇంటిని చుట్టు-ముట్టడానికి ప్రయత్నించారు.

# పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం

- కార్గో రోప్‌వే వైర్ తెగిపోవడంతో ఆరుగురు దుర్మరణం

**గాంధీనగర్, సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్):** గుజరాత్‌లోని పంచ్‌మహల్ జిల్లాలోని పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం జరిగింది. కార్గో రోప్‌వే వైర్ అకస్మాత్తుగా తెగిపోవడంతో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు లిఫ్ట్‌మెన్లు, ఇద్దరు కార్మికులతో పాటు మరో ఇద్దరు ఉన్నారని చెబుతున్నారు. ఈ ప్రమాదం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో జరిగింది. పంచ్‌మహల్ కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హరీష్ దుధత్ ఈ సంఘటనను ధృవీకరించారు. ప్రమాదం తర్వాత, మొత్తం ప్రాంతంలో భయాందోళన వాతావరణం నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. పావగఢ్ కొండ దాదాపు 800 మీటర్ల ఎత్తులో ఉంది. భక్తులు 2000 మెట్లు- ఎక్కడం ద్వారా లేదా రోప్‌వే ద్వారా ఆలయానికి చేరుకుంటారు. అయితే, శనివారం ఉదయం నుండి రోప్‌వే సేవ మూసివేయబడింది. వస్తువులను తీసుకెళ్లడానికి ఉపయోగించే కార్గో రోప్‌వేలో ఈ ప్రమాదం జరిగింది. పావగఢ్ శక్తి పీఠం మహాకాళి అమ్మవారికి అంకితం ఇవ్వబడింది. ఇక్కడ ప్రతి సంవత్సరం దాదాపు 25 లక్షల మంది భక్తులు దర్శనం కోసం వస్తుంటారు. ప్రమాదం జరగడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. సాంకేతిక దర్యాప్తు తర్వాతే ప్రమాదానికి అసలు కారణం స్పష్టంగా తెలుస్తుందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం, మృతుల కుటు-ంబాలకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు , అగ్నిమాపక శాఖ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రాథమిక దర్యాప్తులో ఆరుగురు మరణించినట్లు- నిర్ధారించామని పావగఢ్ ఎస్పీ హరీష్ దుధత్ తెలిపారు. మృతదేహాలను పోస్ట్ మార్టంకు తరలించామని వెల్లడించారు. బలమైన గాలుల కారణంగా, ప్రయాణీకుల భద్రత కోసం రోప్‌వే ఆపరేషన్‌ను కూడా నిలిపివేశారని చెప్పుకొచ్చారు.

### శ్రీరాంపురం ఎంపీ.యు.పి స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

### జనసేన యువ నాయకుడు పిర్ల శివాజీ చేతుల మీదుగా

# ఉపాధ్యాయులకు పట్టు వస్త్రాలతో సన్మానం






**కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7,( రిపబ్లిక్ న్యూస్)**
కాకినాడ జిల్లా యు, కొత్తపల్లి మండలం ఈరోజు శ్రీరాంపురం గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనసేన యువనాయకుడు పిర్ల శివాజీ, చేతుల మీదుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు పట్టు వస్త్రాలు ఇచ్చి సాల్వతో సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులకు కొత్త ఆలోచన భావంతో తల్లిదండ్రుల తర్వాత మరో గురువు ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక ఉపాధ్యాయుడు మాత్రమే నడక నేర్పింది తల్లిదండ్రులైతే విద్యాభ్యాసం నేర్పించి సమాజంలో ఉన్నతమైన శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయుడు ఒక్కరే అలాంటి ఉపాధ్యాయులను మన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనలతో ముందుకెళుతున్నారు అంతటివారితో మేము పాలుపంచుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, తోటి ఉపాధ్యాయులు, జనసేన యూత్ సభ్యులు, పిర్ల సత్తిబాబు, పిర్ల రాము, నాగల సతీష్, నా గళ్ళ వెంకటరమణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# విజయవాడలో ఎస్ఎఫ్ఐ ఆందోళన – ఉద్రిక్తత





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలో విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఎస్ఎఫ్ఐ పిలుపుతో ఛలో విజయవాడ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి వందలాది విద్యార్థులు చేరుకున్నారు. విద్యారంగ సమస్యలపై నినాదాలు చేస్తూ ధర్నా చౌక్ వద్ద ఆందోళన ప్రారంభించగానే పోలీసులు అడ్డుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పి. రామ్మోహన్, కార్యదర్శి కె. ప్రసన్నకుమార్ సహా పలువురిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. కొన్ని మహిళా విద్యార్థినులు స్పృహ తప్పి పడిపోవడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో పోలీసులు విద్యార్థిను లను జుట్టు పట్టుకొని ఈడ్చుకెళ్లిన ఘటన ఉద్రిక్తత రేపింది. విద్యార్థుల డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి. పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలి, జీవో 77 రద్దు చేయాలి, ఖాళీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలి, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి. తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటికి ర్యాలీకి వెళ్ళేందుకు విద్యార్థులు ప్రయత్నించగా, వారిని పోలీసులు అడ్డుకున్నారు. ప్రజా సంఘాల నాయకులు అరెస్టయిన విద్యార్థులను పరామర్శించారు. ఒకవైపు విద్యార్థుల నినాదాలు మరోవైపు పోలీసుల అరెస్టులు. విజయవాడలో ఆందోళన వాతావరణం అలజడి రేపింది.



## నందిగామలో వేగ జువెలరీ మెగా ఎగ్జిబిషన్ ఘన ప్రారంభం







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని రైతుపేట వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శుక్రవారం వేగ జువెలరీ మెగా ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నగలు స్త్రీలకు అలంకారం మాత్రమే కాదు, అవి సంస్కృతి, సాంప్రదాయం, సౌందర్యానికి ప్రతీక. వేగ జువెలరీ ఇలాంటి విభిన్న డిజైన్లను అందించడం ప్రశంసనీయం" అని తెలిపారు. ఎగ్జిబిషన్‌లో బంగారం, వజ్రం, వెండి ఆభరణాలు ఆధునిక – సాంప్రదాయ డిజైన్లు ప్రదర్శనకు ఉంచారు. స్థానిక మహిళలు, వ్యాపారవేత్తలు పెద్ద ఎత్తున హాజరై నగలను పరిశీలించారు. ఆకర్షణీయమైన ఆఫర్లతో ఈ ప్రదర్శన నందిగామ నగలాభి మానులకు ప్రత్యేక అనుభూతిని కలిగించింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో గణేష్ ఉత్సవ కమిటీ 35వ వార్షికోత్సవం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, ప్రతినిధి, సెప్టెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**పట్టణం మెయిన్ సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 35వ వార్షికోత్సవ మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమా నికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, స్థానిక నేతలు, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గణేష్ ప్రభు గోత్రం శ్రీ వెంకటేశ్వర స్వామికి విరాళం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రత్తిపాటి ఫణి కుమార్ సీతామాలక్ష్మి దంపతుల కుమారుడు గణేష్ ప్రభు గోత్రం నెహ్రూ నగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి పాతికవేల రూపాయలు దానం చేశాడు. అర్చకులు యోగానంద ఆచార్యులు ఆయనకు స్వామి సదా ఆశీస్సులు కలగాలని ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో చైర్మన్, కోశాధికారి, సభ్యులు, భక్తులు సహా పలువురు పాల్గొన్నారు.

## వన్ స్టాప్ సెంటర్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్ (విజయవాడ)లో అడ్మినిస్ట్రేటర్, సైకో సోషల్ కౌన్సెలర్ పోస్టుల భర్తీకి తిరిగి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం తెలిపారు. అర్హత కలిగిన 18%-%42 ఏళ్ల వయస్సు గల మహిళలు సెప్టెంబర్ 9 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలవయోపరిమితి సడలింపు ఉంటుంది.
దరఖాస్తులు **ntr.ap.gov.in** వెబ్‌సైట్ నుండి డౌన్లోడ్ చేసుకుని, గజిటెడ్ అధికారి అటెస్ట్ చేసిన ధ్రువపత్రాలతో పాటు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ కార్యాలయం (డోర్ నెం.31-4-29/A గద్దె పూర్ణచంద్రరావు వీధి, మారుతీనగర్ 2వ లేన్, విజయవాడ)లో స్వయంగా సమర్పించాలి.

## జాతీయ ఉత్తమ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయుడు ఉమా శంకర్ వరప్రసాద్

### ప్రత్యేక కథనం




**కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్ )**
ఉపాధ్యాయ వృత్తిలో ఎటువంటి కరవశం లేకుండా సమయ భావనతో పిల్లలకు విద్యను అందించటంలో ఆయనకు ఆయనే సాటి అందువలనేమో ఆయనకు తెలియకుండానే ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత పురస్కారం దక్కించింది, ఇలాంటి ఉపాధ్యాయులు ప్రతి స్కూల్లో ఉన్నట్లయితే ఆ పాఠశాలలే దేవాలయాలుగా మారిపోతాయని చెప్పుకోవచ్చు పిల్లలకు విద్యను నేర్పడమే కాకుండా, కల్చరల్ ఆక్టివిటీస్ తో పాటుగా, కటికి పేదవాళ్లను గుర్తించి ఆయన వంతు సాయంగా ప్రజాసేవ చేయడంలో ఆయన ఆయనే సాటని చెప్పుకోవచ్చు ఇలాంటి ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో ఉండాలని కోరుకుందాం

## బీఎస్పీ నాయకుడు కొదమల ప్రభుదాస్‌కు నెట్టెం రఘురామ్ నివాళి





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
గుండెపోటుతో మృతిచెందిన బీఎస్పీ నాయకుడు కొదమల ప్రభుదాస్ భౌతికకానికి నేడు చిట్యాల స్వగృహంలో నివాళులర్పించిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి, కెడీసీసీ మాజీ చైర్మన్ నెట్టెం రఘురామ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పనిచేసిన ప్రభుదాస్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ లోటును భరించే ధైర్యం పొందాలని దేవుని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు.

## సెంట్రల్ నియోజకవర్గంలో P-4 పథకంతో పేదలకు స్వయం ఉపాధి సాయం -బొండా ఉమ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన P-4 పథకాన్ని సెంట్రల్ నియోజక వర్గంలో పురోగమనం చేస్తూ, పేదవర్గాలకు ఆర్థిక భరోసా స్వయం ఉపాధి కల్పిస్తూ సీఎం నేతృత్వంలో సంకల్పం దృఢపడుతోంది. ఇటీవల 33వ డివిజన్ సత్యనారాయణ పురం ప్రాంతంలో రజక సోదరుకు ఇస్త్రీ బండి పంపిణీ కార్యక్రమంలో బొండా ఉమ పాల్గొని పేదలకు సహాయం కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా గతంలో 200 మందికి పైగా చిరువ్యాపారు లను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించగా, భవిష్యత్తులో మరిన్ని పేదలకు దారితీసే కార్యాచరణ కొనసాగనుందని ఆయన హామీ ఇచ్చారు.

## పలు గణేష్ నిమజ్జన యాత్రలను దర్శించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నెహ్రూ నగర్‌లో బాల భక్త గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 19వ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నాడు నిమజ్జనంతో ముగిశాయి. 15 అడుగుల గణనాధుడి విగ్రహాన్ని అలంకరించిన రథయాత్రను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. అలాగే అన్ని గణపతి నిమజ్జనం యాత్రలకు పాల్గొన్నారు.
భక్తి నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుద్దీపాల అలంకరణలతో నిమజ్జన యాత్ర అంగరంగ వైభవంగా సాగింది. వేలాది మంది భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్న ఈ వేడుకలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా జరిగాయి.





# రాయికల్ పట్టణ అభివృద్ధి కొరకు సమీక్ష సమావేశం నిర్వహించిన

## జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం. సెప్టెంబర్ 6. ( రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ పట్టణ అభివృద్ధి పనులకొరకు ఎమ్మెల్యే నివాసంలో ఈరోజు ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాయికల్ పట్టణ అభివృద్ధి పనులకు 15 కోట్ల నిధులతో అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనల విషయంలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ఏఈ లక్ష్మీ,మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సంజయ్ కుమార్ రాయికల్ పట్టణంలో ప్రాధాన్యత ప్రకారం సిసి రోడ్లు, డ్రైనేజీలు, వరదల సమయంలో పట్టణంలో వరద నీరుకు అవసరమైన ప్రత్యేక డ్రైనేజీలు నిర్మాణం, చౌరస్తాలలో సుందరీకరణ పనులు, పార్కుల అభివృద్ధి, స్మశాన వాటికలు అభివృద్ధి,రాయికల్ పట్టణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర పనుల విషయంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఇది ఇలా ఉండగా రాయికల్ పట్టణంలో ప్రతి వార్డులో అధికారులు పర్యటించి వారి సూచనలు తీసుకోవాలని ఇందులో రాజకీయ నాయకులు ఒత్తిడి లేకుండా ప్రతి వార్డు అధికారులు పర్యటించి సమస్య తెలుసుకొని గత పాలకవర్గం చేసేన తప్పులను సరి చేసుకుంటూ వారు చెప్పిన విధంగా చేయకుండా అభివృద్ధితో ముందుకోవాలని ఆ వార్డులో అభివృద్ధి పర్సిలించలని ప్రజలు కోరుతున్నారు

## రాయికల్ గౌడ సంఘం వినాయక ఉత్సవాల్లో గణనాధుని లడ్డు వేలం పాటలో పట్టణ అధ్యక్షుడు ఎలుగందుల శ్రీనివాస్ గౌడ్ 10116 దక్కించుకున్నాడు



**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 6. ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గౌడ సంఘ వినాయకుడు నిమజ్జనం రోజు ఉత్కంఠ భరితంగా గణనాధుని లడ్డు వేలం పాట రాయికల్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో విశిష్ట పూజలందుకున్న గణనాధుని లడ్డు గౌడ సంఘ అధ్యక్షుడు ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ – ప్రేమలత 10,116/– రూకి సొంతం చేసుకున్నారు

వినాయక ఉత్సవాలు భాగంగా రాయికల్ పట్టణముల గౌడ సంఘ కులస్తులు సంఘ సభ్యులు ఆనంద ఉత్సవాల మధ్య పోట పోటీగా లడ్డు వేలం పాటలో పాల్గొన్నారు చివరికి శ్రీనివాస్ గౌడ్ పదివేల116 దక్కించుకున్నారు శ్రీనివాస్ ను.పెగ్గర్ల నారాయణ గౌడ్. ఎలగందు విట్టల్ గౌడ్.లింగం గౌడ్.రవీందర్ గౌడ్.గౌడ కులస్తులు అభినందించారు

## ఉత్తమ ఉపాధ్యాయున్ని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**మల్లాపూర్ సెప్టెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)** గుండంపల్లి గ్రామానికి చెందిన జక్కుల మధుబాబు గ్రామంలోనే మొదటి ప్రభుత్వ ఉపాధ్యాయడు గా ఉద్యోగం సాధించి, ఉత్తమ ఉపాధ్యాయుడిగా సేవలందించినందుకు గాను సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయుడి ప్రశంసా పత్రం అందుకున్న మధుబాబును గుండంపల్లి గ్రామ ప్రజలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలత నరసయ్య, లక్ష్మారెడ్డి, దేవయ్య, డీలర్ నర్సయ్య, కిరణ్, శ్రీశైలమల్లేష్, రాజేష్, గంగాధర్, సాగర్, అశోక్, రంజిత్, తిరుపతి, రాజారెడ్డి, మారుతి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోతారం లొంక రామన్న తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి 5.30 కోట్ల నిధులు మంజూరు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథాలపూర్ మండలం కలికోట రోడ్డు నుండి పోతారం లొంక రామన్న తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్ల 30 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధుల మంజూరుతో తండా ప్రజలు, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఏర్పాటు వల్ల తండాకు వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగిపోనున్నట్లు, గ్రామ అభివృద్ధికి ఇది ఎంతో సహాయపడనుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తండాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి తండాకు బీటీ రోడ్లు ఏర్పాటు చేయాలని తమ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. బిటి రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, విప్ ఆది శ్రీనివాస్ లకు తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## రాయికల్ పద్మశాలి సంఘ నాయకులు ఎలిగేటి లింబాద్రి మృతి



**రాయికల్ పట్టణం. సెప్టెంబర్ 6. ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణము కేశవ్ నగర్లో పద్మశాలి సంఘం నాయకులు ఎలిగేటి లింబాద్రి ( 78) సంవత్సరాలు ఈరోజు ఉదయం మరణించాడు కేశవ్ నగర్ లో ఇతను కుల బంధవులు కాకుండా అందరితో సౌమ్యంగా ఉండేవాడని అతని ఆత్మకు శాంతి చేకూరాలని రాయికల్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు గన్నావరము ప్రభాకర్ మాజీ సర్పంచ్ ఏద్దండి భూమరెడ్డి సురకంటి రాజిరెడ్డి బత్తిని బాబుగౌడ్ దాసరి గంగాధర్ ఏలిగెటి హన్మాండ్లు బింగి నాగరాజు సింగని గంగాధర్ సుంకే భూమయ్య సుంకే శంకర్ దాసరి వెంకటి దాసరి గంగాధర్ కస్తూరి రమేష్ చేన్న అశోక్ గట్టు లక్ష్మీ నరసయ్య సింగపూర్ నుండి దాసరి నరేష్ తదితరులు అతని ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు

# మార్వాడీ యువమంచ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే

## రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం







**తాండూరు, సెప్టెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు మార్వాడి యువమంచ్ డా. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించారు.

శుక్రవారం రాత్రి తాండూరు పట్టణంలోని బాలాజీ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు శేరి సుధాకర్ రెడ్డి(మాజీ మండల విద్యాధికారి), తాండూరు మండలం నుంచి మృత్యుంజయ స్వామి, యాలాల మండలం నుంచి మాధురి, మోగులయ్య, బషీరాబాద్ మండలం నుంచి పాండప్ప, పెద్దేముల్ మండలం నుంచి సరితల ను మార్వాడి యువ మంచ్ ప్రతినిధులు సన్మానించారు. అదేవిధంగా మార్వాడి సమాజంకు చెందిన పలువురి ఉత్తమ విద్యార్థులను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా మార్వాడీ యువమంచ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఓం ప్రకాష్ సోమాని, జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సార్డా, పలువురు సభ్యులు మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. మంచి సమాజ నిర్మాణం తయారు చేయాలంటే అది గురువుతోనే సాధ్యమని అన్నారు . గురువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రగతి సమాజ్ అధ్యక్షులు మురళీధర్ గగ్రాని, జాతీయ సహాయ కార్యదర్శి రోహిత్ అగ్రవాల్, మంచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రాఠి, తాండూరు శాఖ అధ్యక్షులు అనిల్ సార్డా, కార్యదర్శి సచిన్ రాఠి, కోశాధికారి అరుణ్ సార్డా, సభ్యులు నిహార్ సోమాని, అభిషేక్ సార్డా, సమాజం పెద్దలు, మహిళలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలభిషేకం

## జీఎస్టీ తగ్గిపు నిర్ణయంపై సర్వత్ర హర్షం -బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్.





**యాలాల సెప్టెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)** జీఎస్టీ పన్ను తగ్గింపుగా కేంద్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం పట్ల వికారాబాద్ జిల్లా యాలాల మండలం బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణపూర్ గ్రామంలో శనివారం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ మరియు శివకుమార్ బిజెపి నాయకులు మాట్లాడుతూ.. దేశంలో పేద మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబులను తగ్గించడం సంతోషకరమని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిర్ణయాలు ప్రతి ఒక్కరికి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, రామ్యా నాయక్, నారాయణరెడ్డి, కిషన్ నాయక్ నర్సింలు, ప్రవీణ్ తదితరులున్నారు

# ఉత్తమ వ్యాపారవేత్తగా ఆర్బిఓఎల్ ఎం.డి బుయ్యని సరళాశ్రీనివాస్ రెడ్డి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బెస్ట్ అవార్డు






**తాండూరు సెప్టెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)** వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతానికి చెందిన ఆర్బిఒఎల్ సంస్థ కు చెందిన ఎం.డి, సామాజిక సేవకురాలు బుయ్యని సరళా రెడ్డి బెస్ట్ బిసినెస్ అవార్డు తీసుకున్నారు.తాండూరులో చిన్న వ్యాపారం చేస్తు నేడు ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ ఎండీ గా ఎదిగిన బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి కితెలుగు రాష్ట్రాలలో ఉత్తమ వ్యాపార వేత్తగా గ్రహించిన రాజ్ న్యూస్ మీడియా సంస్థ ఆమె ను బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ %-% 2025 కు ఎంపిక చేశారు. శు క్రవారం రాత్రి

హైదరాబాద్ లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ %-% 2025 లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డా.జాటోత్ రాంచందర్ నాయక్, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ చేతుల మీదుగా అవార్డు ను అందించారు. వికారాబాద్ జిల్లాలో మామూలు స్థాయి నుంచి తెలుగు రాష్ట్రాల స్థాయిలో సుస్థిర వ్యాపారంతో ఉత్తమ అవార్డులు అందుకునే స్థాయికి ఎదిగిన బుయ్యని సరళా రెడ్డి పలువురు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

### జనం పూజలు పొంది జలంలోకి విఘ్నేశ్వరుడు

## ఘనంగా నిమజ్జన వేడుకలు



**రాయికల్ పట్టణం,సెప్టెంబర్ 6. ( రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ పట్టణం లోని గోసంగి వాడలో మండలంలోని చెలుకగూడెం లోక్యానాయక్ తాండా లలో యువజన సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడు గత తొమ్మిది రోజులుగా ప్రజలచే ప్రత్యేక పూజలు పొంది శనివారం నిమజ్జనానికై శోభాయాత్ర గా జలం లోకి తరలి వెళ్ళాడు. సనాతన ధర్మాన్ని పాటిస్తూ, వాయిద్యాలతో ఆడపడుచులు మంగళహారతి పట్టుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లారు.గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ వినాయకుని ఊరేగింపు చేసి అనంతరం గోదావరి నది లో చెరువులో వినాయక నిమజ్జనం నిర్వహించారు .ఈ సందర్భంగా యువజన సంఘ సభ్యులు మాట్లాడుతూ పాడిపంటలు బాగా పండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వినాయకుడిని కోరుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో విగ్రహం దాత నిర్మల, యూత్ సభ్యులుసూర్య నాయక్ నితిన్,రాజు, విష్ణు, మహిపాల్,రవి చిక్రం సుమన్ ఆత్రం తుకారాం పెంద్రం కాశీరాం, మాజీ యంపిటిసి రుద్రసేన యూత్ సభ్యులు ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు

# మబ్బే పెట్టే రాజకీయాలు మానుకోండి

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దీన్ దయాల్ కేంద్ర ప్రభుత్వ పథకాలలో భాగం

### యాలాల బీజెపి మండల అధ్యక్షులు శివకుమార్



**యాలాల సెప్టెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)** యాలాల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మభ్య పెట్టే విధంగా చౌకబారు రాజకీయాలు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని బీజెపి యాలాల మండల అధ్యక్షులు శివకుమార్ అన్నారు. శనివారం జీఎస్టీ తగ్గింపు పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం యాలల మండల అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ యాలాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టి చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అనుబంధ గ్రామమైన గోవిందరావుపేటలో ట్రాన్స్ఫార్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అనడం అవివేకం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న దీన్ దయాల్ పథకంలో భాగంగానే ట్రాన్స్ఫర్లు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు కేంద్ర ప్రభుత్వం పేరు చెప్పలేక మభ్యపెడుతున్నారని అన్నారు మరోవైపు మండలానికి ఇప్పటివరకు ఏఏ అభివృద్ధి పనులు చేశారు ప్రజలకు తెలియపరచాలని అన్నారు. లేనిపోని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు నెరవేర్చలేదని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు.

# “ఏఐతో వ్యాపారాభివృద్ధి - ప్రతి కుటుంబం ఒక పారిశ్రామికవేత్త”









**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తో వ్యాపారావకాశాలు కల్పించేందుకు ‘ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త – ఏఐ ఫర్ ష్యూర్’ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తయారు చేసే పర్యావరణహిత బొమ్మలు, అలంకరణ వస్తువులు, హెర్బల్ ఉత్పత్తులు, మిల్లెట్స్‌తో ఆరోగ్యకర ఆహార పదార్థాలు, సంప్రదాయ వస్త్రాలు వంటి వాటిని డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్ వేదికల ద్వారా గ్లోబల్ మార్కెట్‌కు చేరవేయా లని పిలుపునిచ్చారు. ప్రస్తుతం 700 మంది మహిళలు కొత్త వ్యాపారాలు ప్రారంభించి “లక్షపతి దీదీలు” గా ముందడుగు వేసినట్టు వివరించారు. ఇకపై ప్రతి మహిళా వ్యాపారవేత్త %ూ×% టూల్స్ సహాయంతో బ్రోచర్లు, రీల్స్, సోషల్ మీడియా ప్రమోషన్లు రూపొందించు కోవడం నేర్చుకుంటున్నారని తెలిపారు. నిట్-వరంగల్ ప్రొఫెసర్ డా.స్ఫూర్తి కూడా కార్యక్రమంలో పాల్గొని మహిళలకు డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చారు.

# హెచ్.ఐ.వి. పై అవగాహన కొరకు మారథాన్ రెడ్ రన్ నిర్వహణ

**అనంతపురం వైద్యం, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నిమిత్తం మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్ అనుమతితో జిల్లాలో హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన 5 కిలో మీటర్ల మారథాన్ రెడ్ రన్ కార్యక్రమాన్ని ఆర్ట్స్ కళాశాల వద్ద జిల్లా రెవెన్యూ అధికారి మలోల పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.
కాలేజి యువతలో హెచ్.ఐ.వి., సుఖవ్యాధులు, కౌమార ఆరోగ్యం, డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలోని ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఈ మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. మారథాన్ పరుగు పందెంలో విజేతలకు డి ఆర్ ఓ, డి ఎం హెచ్ ఓ ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మలోల మాట్లాడుతూ యువత హెచ్.ఐ.వి. పట్ల అవగాహనతో మెలగాలని, ఆరోగ్యకరమైన అలవాట్లతో జీవించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడాకారులు, ప్రతిరోజూ వ్యాయామం చేసే వారు విద్యా సంబంధ విషయాలలో కూడా మెరుగ్గా రాణించగలుగుతారని, అందుకు తానే ఉదాహరణ అని తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. నియంత్రణకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, హెచ్.ఐ.వి. నియంత్రణలో యువత పాత్ర కీలకమని, భవిష్యత్తులో ఎవరూ హెచ్.ఐ.వి. కి గురి కాకూడదు అనే లక్ష్యాన్ని



చేరుకోవాలి అంటే యువత బాధ్యతాయుతంగా మెలగాలని తెలిపారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ఈ మారథాన్ పరుగు పందెంలో విజేతలైన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ. 10 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రూ. 7 వేల రూపాయల చొప్పున త్వరలో అందచేయటం జరుగుతుందని తెలిపారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు వీరిని ప్రభుత్వ ఖర్చులతో పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, సూపర్వైజర్ రమణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగాధర్, ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీరామ్, ఆర్ ఆర్ సి కోఆర్డినేటర్, జువాలజి అధ్యాపకులు గిరిధర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్ కోచ్ మంజుల వారి సిబ్బంది, ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది మురళి, నారాయణ స్వామి,రీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు




కిష్టప్ప, ఎయిడ్స్ నియంత్రణలో సేవలందించే ప్రాజెక్టు మేనేజర్లు, సిబ్బంది, చైల్డ్ ఫండ్ ఇండియా డీ పి ఆర్ అనంత నెట్వర్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మారథాన్ విజేతల వివరాలు:**
పురుషుల విభాగం లో ఎస్ ఎస్ బి యన్ డిగ్రీ కళాశాలలో బి.కాం. మూడవ సంవత్సరం చదువుతున్న చంద్ర శేఖర్ మొదటి స్థానం, ఆర్ట్స్ కళాశాలలో బి.కాం. మూడవ సంవత్సరం చదువుతున్న అనిల్ కుమార్ యాదవ్ రెండవ స్థానం లో నిలచారు.మహిళా విభాగంలో డి. సాజిదా మొదటి స్థానం, ఎస్ ఎస్ బి యన్ కళాశాల విద్యార్థిని పి. రజినీ రెండవ స్థానం సాధించారు.

# రాయికల్ పట్టణంలో అతిపెద్ద “”గణపతి”” అలాగే నిమజ్జనోత్సవం



**రాయికల్ పట్టణం. సెప్టెంబర్ 6.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో బైపాస్ రోడ్డులవివేకా వర్ధిని స్కూల్ ముందరా 22 ఫీట్ల అతిపెద్ద గణపతిని పెట్టారు మండల ప్రజలు ఈ గణపతి చూసేటందుకు ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు ఇట్టి గణపతిని ఒక యూత్ వారు ఏర్పటు చేసారు రాయికల్ లో అతిపెద్ద గణపతిగా ఉంది ఈరోజు రాయికల్ పట్టణంలో గణపతూలను నిమజ్జన చేస్తున్నారు మండలంలో ఈరోజు రేపు ఆదివారం కూడా గణపతి నిమజ్జన చేస్తామని భక్తులు చెప్తున్నారు మండలంలో కుమ్మరి పెల్లి అల్లిపూర్ మైతాపూర్ భూపతిపూర్ మూట పెల్లి చర్ల కొండాపూర్ ఇటిక్యాలు కొత్తపేట్ వస్తాపూర్ చింతలూర్ తటల్ వయ్ తదితర గ్రామాల నుండి ఈరోజు గణపతి నిమజ్జనం చేస్తున్నారు ఇలా ఉండగా రాయికల్




పట్టణంలోని గౌడ సంఘం 140 పదార్థాలతో నెయ్యి నైవేద్యాలు చేశాము అని పెగ్గర్ల నారాయణ గౌడ్ తెలిపారు గౌడ కులస్తులు ప్రతి ఏటా నైవేద్యాలు పెట్టుతరని నారాయణ గౌడ్ తెలిపారు,
“” రాయికల్ మండలం చర్ల కొండాపురం పల్లె లో వినాయకుడి గురించి చిన్న హాల్ నిర్మించారు “”
రాయికల్ మండలం చర్ల కొండాపూర్ పల్లెలో నక్షత్ర యూత్ క్రేజీ బాయ్స్ ఆధ్వర్యంలో గణేష్ వినాయకుడి కొరకు శాశ్వతంగా మిని షెడ్లు నిర్మించారు నక్షత్ర యూత్ వారికి మిత్రులకు అభినందనలు గ్రామస్తులు తెలిపారు,వినాయకునికి శాశ్వతంగా గుడిలా ఉండాలని చిన్న హాల్ నిర్మించారు నక్షత్ర యూత్ పల్లికొండ శివకుమార్ ఆధ్వర్యంలో గల్ఫ్ నుండి మిత్రులతో డబ్బు పోగుచేసి పల్లికొండ శివకుమార్ నిర్మించారు ఇది మండలంలో ఒక హైలెట్ గా మరి మండల ప్రజలు శివకుమార్ గల్ఫ్ లో వున్నా మిత్రులకు అభినందనలు తెలిపారు రాయికల్ మండలంలో పట్టణంలో కాకుండా గ్రామాలలో కూడా పోటా పోటీగా వినాయకులను ఏర్పాటు చేశారు అనంందోత్సవాల మధ్య కొన్ని గ్రామాలలో ఈరోజు గణేశుని నిమజ్జనోత్సవం జరుగుతుంది, మండలానికి రాయికల్ పట్టణంలోని పెద్ద గణపతిని పెట్టారని మండల వాసులు మండల ప్రజలు అనుకుంటున్నారు, పట్టణంలోని కేశవ్ నగర్లో మహేంద్ర



సంఘం ద్వారా ఈరోజు వినాయకుని నిమజ్జనోత్సవం ఆనంద ఉత్సవాల మధ్య ముగిసింది డ్యాన్సులతో హొూరెత్తించారు ఈ గణపతి మాత్రం ఊరేగింపులో ఎడ్ల బండిపై వినాయకుని తీసుకెళ్లి నిమజ్జనం చేశారు వినాయకుని ఎడ్ల బండిపై తీసుకురావడం రాయికల్ పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షించింది ఈ కార్యక్రమంలో పూరేటి లచ్చుము. సిలువేరి రాజు. బూరెడి కోశాలు.ఇందూరి రాజు. ఎనగందుల మల్లేష్.కనికారపు రాజమని.రాజనర్సయ్య. దినేష్. కోన రాజ్యము.పాల్గొన్నారు

# కుటుంబ బంధాలను బలపరిచిన గ్రాండ్‌పేరెంట్స్ డే

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
Celebrating Our Roots
అనే థీమ్‌తో కాకతీయ ఇ.ఎమ్. హై స్కూల్ (%CBSE%) లో గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా జరిగింది. చిన్నారులు తమ తాతమ్మలతో కలిసి పాటలు, ఆటలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ అలరించారు. అనంతరం పాదాలకు పూలు సమర్పించి ఆశీర్వాదాలు పొందారు.
ఈ సందర్భంగా ప్రధాన అతిథులుగా పాల్గొన్న కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, కాపా భారతి, డైరెక్టర్ కార్తికేయ కాపా, సుష్మా కాపా, ప్రిన్సిపాల్ సత్యమూర్తి విద్యతో పాటు



విలువలు, క్రమశిక్షణ, పోటీతత్వం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంత ముఖ్యమో వివరించారు.
తాతమ్మలు తమ మనవళ్ళు మనవరాళ్లతో గడిపిన సమయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పిల్లలు చూపిన ఆప్యాయత గర్వకారణమని అన్నారు. తల్లిదండ్రులు కూడా ఇలాంటి కార్యక్రమాలు కుటుంబ బంధాలను బలపరుస్తాయని, పాఠశాల విలువలను పెంపొం దించే కృషి ప్రశంసనీయం అని అభినందించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రాండ్‌పేరెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు.



# జూటూరు గ్రామంలో సిసి రోడ్డుకు భూమి పూజ చేసి, పనులు ప్రారంభించిన సర్పంచ్-నాయిని.సావిత్రమ్మ

**పాములపాడు సెప్టెంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామంలో సిమెంట్ రోడ్డుకి కావలిసిన నిధులని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్- మాండ్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య ల ఆదేశాల మేరకు మన గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ కి ఇవ్వడం జరిగింది.కావున ఈ సిమెంట్ రోడ్డుకు ఈరోజు మన గ్రామ సర్పంచ్-నాయిని.సావిత్రమ్మ, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్ సమక్షంలో భూమి పూజ చేసి,టెంకాయ కొట్టి పనులు మొదలు పెట్టారు. ఈ సిసి రోడ్డు జూటూరు గ్రామంలోని పీర్ల చావిటి నుండి గొల్ల బజారు వీధి వరకు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నాయిని. మద్దిలేటి, నాయిని.ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శి సలాం, పిఆర్ ఏఈ-బివిఎన్.రాఘవేంద్ర ప్రసాద్, నాయిని.మధు, నాయిని.కృష్ణయ్య, అర్జున్ గౌడ్, హాఫీజ్, మనోహర్,బలిజ శ్రీను, జనార్దన్, రమేష్ ఆచారి, తిరుపతయ్య, పాల్గొన్నారు.





# అనంతపురంలో టీడీపీ శక్తి ప్రదర్శనకు సన్నాహాలు





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)** రాయదుర్గం ఆర్అండ్‌బి అతిథి గృహంలో శనివారం టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రాబోయే సెప్టెంబర్ 10న అనంతపురంలో జరగనున్న “సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ సభ” విజయవంతం కావడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై నేతలు చర్చించారు. రాష్ట్ర రైతు మిషన్ చైర్మన్ మార్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పలువురు స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు. సభ అనంతపురం రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపనుందనే అంచనా వ్యక్తమవుతోంది.

# “ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీలో 27, 28వ స్నాతకోత్సవాలు”

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
డా.ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27వ, 28వ స్నాతకోత్సవాలు సెప్టెంబర్ 9న విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఉదయం 11.30 గంటలకు జరుగనున్నా యి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్, యూనివర్శిటీ కులపతి జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.పి.చంద్రశేఖర్ తెలిపారు, కోవిడ్ కారణంగా నిర్వహించని 2021 (27వ), 2022 (28వ) బ్యాచ్ స్నాతకోత్సవాలను ఇప్పుడు కలిపి నిర్వహిస్తున్నా మని చెప్పారు. ఈ సందర్భంగా నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్, న్యూ ఢిల్లీలో చీఫ్ కార్డియాక్ సర్జన్ డా.ఓపీ యాదవకు డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.



27వ స్నాతకోత్సవంలో 53 మంది విద్యార్థులకు 72 మెడల్స్ (55 గోల్డ్, 17 సిల్వర్), 18 క్యాష్ ప్రైజులు, 28వ స్నాతకోత్సవంలో 67 మంది విద్యార్థులకు 84 మెడల్స్ (60 గోల్డ్, 24 సిల్వర్), 20 క్యాష్ ప్రైజులు అందజేయనున్నారు. అదనంగా, 5 మందికి పీహెచ్.డి పట్టాలు, ఒకరికి సూపర్ స్పెషాలిటీ డిగ్రీ ప్రదానం కానున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. వి.రాధికా రెడ్డి, ఆర్ %డ% డీ డైరెక్టర్ డా.సూర్యప్రభ, జాయింట్ రిజిస్ట్రార్ (అకడమిక్) కే. నీలిమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే. సుసన్న రామర్స్, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ ఎమ్.వి. అక్కి రాజు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన వసంత నాగేశ్వరరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్6 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సీనియర్ నేత, మాజీ హెూంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరూ సాన్నిహిత్యంగా మాట్లాడుకున్నారు. పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు తో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని వసంత నాగేశ్వరరావు తెలిపారు. వసంతతో పాటు పలువురు టిడిపి నేతలు కూడా సీఎం చంద్రబాబును కలిసి సలహా సూచనలు ఇచ్చారు.



# ఓటరు జాబితా ప్రదర్శన

**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 6. ( రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు యంపిటిసి జడ్ పిటిసిఎన్నికల షెడ్యూల్ లో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో %వ్పూజ% స్థానాల వారీగా వోటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్ ల వివరముల ఈ రోజు మండల పరిషద్ కార్యలయం లో జాబితాల ప్రచురించనైనది. పై అన్ని గ్రామ పంచాయితీ లలో ప్రచురించిన జాబితాలలో అభ్యంతరములు, సలహాలు సూచనలను స్వీకరించుటకు గాను తేది: 08.09.2025 (సోమవారం) ఉదయం 11.30 గం.లకు మండల ప్రజా పరిషత్ రాయికల్ కార్యాలయములో పార్టీ ప్రతినిధులకు సమావేశము ఏర్పాటు చేయున్నట్లు యంపిడివో తెలిపారు



# అంబేద్కర్ భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టండి.

## ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



**యాలాల సెప్టెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్ )**
యాలాల మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన శిలాఫలకం వద్ద ప్రజాసంఘ నాయకులు నిరసన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 లో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి నేటి వరకు పనులు ప్రారంభం లేకపోవడంపై మండిపడ్డారు వెంటనే భవన నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మప్ప, నరసింహులు, శ్రీనివాస్, జోగు రమేష్ తదితరులు ఉన్నారు

# కంగ్టి ఎంపీడీవో -ఎంపీఓ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : .ప్రజా సంఘాల డిమాండ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్**
గ్రామ పంచాయతీ కార్మికుల పై దళితులని కించపరుస్తూ బూతులు మాట్లాడిన కంగ్టి ఎంపిటిఓ, ఎంపీఓ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నారాయణఖేడ్ మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, సహాయ కార్యదర్శి గణపతి అంబేద్కర్ సంఘం డివిజన్ అద్యక్షులు కాన్షీరాం.సిఐటియు నాయకులు యన్,రమోష్ మాట్లాడుతూలి మంగళవారం నాడు 'గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కంగ్టి ఎంపీడివో కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా చేస్తుంటే ఎంపీడీవో -ఎంపీవో కార్మికుల దగ్గరికి వచ్చి బూతులు మాట్లాడుతూ ఎవడు ధర్నా చేయమన్నాడు దొంగనా కొడుకులు మహిళలకు లంజా లండీలు అంటూ మాట్లాడి మెట్లపై గెంటేసిన ఎంపీడీఓ ఎంపీఓ లపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిచో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోనాయకులు సతీష్ రమేష్ రామ్ లాల్ ఉన్నారు.

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే



**ఓర్వకల్లు ప్రతినిధి,,**
**సెప్టెంబర్ 6,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శనివారంనవ సమాజ నిర్మాతలుగా.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బృహత్తర కార్యాన్ని నెరవేర్చే ఋషులుగా ఉపాధ్యాయులే ముందుండాలని ఓర్వకల్లు మండల పరిధిలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత అన్నారు.సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. గురు శిష్యుల అనుబంధం ఎంతో పవిత్రమైనదని తనకన్నా గొప్ప స్థితిలో ఉండాలన్న తపనతో విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దే క్రమం తప్పకుండా సమాజం హర్షిస్తుందన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు.. ఉపాధ్యాయ వృత్తిని దైవేచ్ఛగా భావించి విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని ఆమె పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే ఆ స్థానాన్ని భర్తీ చేయగలరని ఆమె తెలిపారు. విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తించేలా ఉపాధ్యాయుల బోధనా ఉండాలని ఆమె సూచించారు.అంతకుముందు కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు రత్న కుమార్ చేసిన గాన కచేరి పలువురిని అలరించింది. అనంతరం ఉపాధ్యాయులందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది





**ఓర్వకల్లు ప్రతినిధి,, సెప్టెంబర్ 6,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల గ్రామాలలో శనివారం,శ్రీయుత జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈరోజు పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఓర్వకల్లు మండల పరిధిలో జిల్లా అధికారులు ఎంపిక చేసిన ఓర్వకల్లు, పూడిచెర్ల మీది వేముల గ్రామపంచాయతీలో జిల్లా అధికారులలు వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించుచున్న ప్రభుత్వ పథకాల అమలు,గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ, అంగన్వాడి కేంద్ర తనిఖీ మరియు వారి యొక్క రికార్డుల నిర్వహణ,హాస్టల్ల తనిఖీ, గృహ నిర్మాణ శాఖ పనితీరు గృహ నిర్మల లబ్ధిదారులతో మాట్లాడి గృహ నిర్మాణాలను వేగవంతం చేయడం, గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యము మంచినీటి వనరుల తనిఖీ చేయడం పాఠశాలల తనిఖీ, విద్యార్థుల హాజరు పాఠశాలల బోధన మధ్యాహ్న భోజనం యొక్క నాణ్యత పై హెల్త్ సబ్ సెంటర్ ల పనితీరుపై వారు నిర్వహించుచు న్న రికార్డులపై తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా మండల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది ఓర్వకల్లు గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా శ్రీ రమణయ్య ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా, పూడిచెర్ల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా టిబి కంట్రోల్ అధికారి యల్ భాస్కర్ మీది వేముల గ్రామపంచాయతీ విచారణ అధికారిగా జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ యం సుదీర్ బాబు వ్యవహరించడం జరిగింది ఉన్నత అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా డా, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 6,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శనివారంజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల,ఓర్వకల్లు నందు హెచ్ఎం గారైన శ్రీ పి రామచంద్రారెడ్డి గారి అధ్యక్షతన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని డెలెబ్రెట్గా గురుపూజోత్సవాన్ని విద్యార్థులచే నిర్వహించడం జరిగినది. హెచ్ఎం గారు%ఢ%ఉపాధ్యాయులు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలాలంకరణ గావించిరి హెచ్ఎంశ్రీ పి రామచంద్రారెడ్డి నీ%ఢ%ఉపాధ్యాయులను సన్మానించటము జరిగినది. ఈ ప్రోగ్రామ్ నందు డా,సర్వేపల్లిగారూ ఉపాధ్యాయ,అధ్యాపక స్తాయి, పిల్లాష్పర్ ,రచయిత ల నుంచి రాష్ట్రపతికి అంచలంచెలుగా ఎదిగినవిధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను కొనియాడుతూ విద్యార్థులు ప్రసంగించారు.గురువుల గొప్పదనాన్ని తెలియజేసే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొనడమైనది.

# నేడే రాత్రి చంద్ర గ్రహణం



## - చెరుకు మహేశ్వర్ శర్మ



**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 6. ( రిపబ్లిక్ న్యూస్)**
నేటి రాత్రి ఏర్పడే చంద్ర గ్రహణం విశేషాలను రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ వివరించారు
7 సెప్టెంబర్ 2025 ఆదివారం భాద్రపద పౌర్ణమి శతభిషము, పూర్వాభాద్ర నక్షత్రము లలోకుంభరాశి యందు రాహుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుంది భారతదేశంలో మొత్తం ఈ గ్రహణం స్పష్టంగా కనబడుతుందని ఆయన అన్నారు

### గ్రహణ కాలమానం

స్పర్శ ప్రారంభం రాత్రి 9:57
సంపూర్ణ గ్రహణ ప్రారంభం రాత్రి 11:00
మధ్యకాలం రాత్రి 11:41
విడుపు ప్రారంభం రాత్రి 12:22 8వ తేదీ
ముగింపు ఉదయం 1:26 8వ తేదీ
పుణ్యకాలం 3 గంటలు 29 నిమిషాలు
సంపూర్ణ బింబ దర్శనం1 గంట 22 నిమిషాలు
గ్రహణం కారణంగా పురాణాలు శాస్త్రాల ప్రకారం
గర్భిణీ స్త్రీలు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలి .ఏ పనులు చేయరాదు, ఇంటి లోపలనే ఉండాలి. రాత్రి 8గంటల నుండి రాత్రి 2వరకు బయటకు వెళ్లరాదు.చంద్రకిరణాలు మీద పడకుండా జాగ్రత్త తీసుకోవాలని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు.ఈ గ్రహణం కొన్ని రాశులపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు
గ్రహణం దోషం నివారణకు గరిక పోచలు నిల్వ ధాన్యాలు పదార్థాలు పై వేసి ఉంచాలని సూచించారు
ప్రతికూల ప్రభావం కలిగే రాశులు
వృషభ మిథున సింహ కన్య తుల మకర కుంభ మీన
వీరు మహాశివారాధన శివాభిషేకం చేయడం ఉపవాసం జపం చేయడం మంచిది
శివనామ జపం విష్ణుమూర్తి నామ జపము మంచిది
మేష కర్కాటకం వృశ్చికం ధనుస్సు రాశుల వారికి ధన లాభం శుభం
.వృషభంమిధునం సింహం కన్య తుల మకరం కుంభం మీనం రాశుల వారికి దోషం ఉంటుందని ఆయన తెలిపారు దేశ వ్యాప్తంగా
సెప్టెంబర్ 7న మధ్యాహ్నం లోపు అన్ని దేవాలయాల్లో నివేదనలు సమర్పించి ఆలయ ద్వారాలు మూసి వేస్తారు సాయంకాల దర్శనం ఉండదు శ్రీకాళహస్తి దేవాలయానికి మాత్రం ఈ గ్రహణ నియమాలు వర్తించవు. సోమవారం ఉదయం 8-00 గంటలకు ఆలయాలు పుణ్య: వచనం శుద్ధి, గణపతి పూజ, మరియు అభిషేకం తర్వాత భక్తులు దర్శనం చేసుకోవచ్చు

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన
# సూపర్ సక్సస్ చేద్దాం



**కూటమి సభతో వైసీపీ అధినేత జగన్ వెన్నులో వణుకు పుట్టాలి**
**నియోజవర్గ సీఎం సభ సమన్వయకర్త తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ**
**పుట్టపర్తి నియోజవర్గం నుంచి భారీ ఎత్తున జనం తరలిరావాలి**
**కూటమి పార్టీల కార్యకర్తలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు**





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురంలో ఈ నెల 10 న జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ సభను సూపర్ సక్సెస్ చేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,నియోజవర్గ సీఎం పర్యటన సమన్వయ కర్త తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ కూటమి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు ఈ నెల 10న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సక్సెస్ సభకు అనంత జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా శనివారం నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయాలని కోరుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 10 న జరిగే ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ సభను సూపర్ హిట్ చేద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 మాసాలు పూర్తిచేసుకుని సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపే విధంగా అనంతలో జరిగే ముఖ్యమంత్రి సభతో పక్కన ఉన్న పులివెందుల ఎమ్మెల్యే వైసీపీ అధినేత జగన్ వెన్నులో వణుకు పుట్టేలా భారీ ఎత్తున జనం సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో కూటమి పార్టీల తరఫున కార్యకర్తలు తరలివచ్చి ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిన విషయాన్ని వారు గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎక్కువసార్లు ప్రజా గళం విప్పిన ఎమ్మెల్యే పల్లె సింధూరను తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ఎమ్మెల్యేను గెలిపించుకోవడం ఈ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సీఎం పర్యటన సందర్భంగా నియోజకవర్గానికి విచ్చేసిన సమన్వయకర్తలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పుష్పగుచ్చం అందించి సత్యసాయి బాబా మెమెంటోను బహకరించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రభాకర్, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరన్, రాష్ట్ర డైరెక్టర్లు కాలే నాయక్ ,యశోద రాయుడు , శ్రీనివాసులు, రామాంజనేయులు, జయచంద్ర, రామకృష్ణ ,వలిపి శ్రీనివాసులు, మల్ రెడ్డి, విజయకుమార్, గోపాల్ రెడ్డి, మైలే శంకర్, సామకోటి ఆదినారాయణ, ఎల్ఐసి నరసింహులు , కొండమరాజు లాయర్ హరికృష్ణ ,జ్యోతి ప్రసాద్ ,సుదర్శన్ , శరత్ కుమార్ రెడ్డి ,సునీల్ వైట్ల, ఉత్తమ్ రెడ్డి, మేకల శీన, సురేంద్ర, బాలగంగాధర్ ,జనసేన నాయకులు సతీష్, సింగల్ విండో అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు ,సాగునీటి సంఘం పాలకవర్గ సభ్యులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రప్రస్థ గ్రాండ్ లో జరిగే విజయోత్సవ సభతో వైసిపిలో వణుకు పట్టుకుంది

**అప్పుడే సభ గురించి ఇష్టం వచ్చినట్లు ప్రేలాపనలు**
**సూపర్ హిట్ సభ పరిశీలన సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**
**మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి సభ ఏర్పాట్లు పరిశీలన**





**అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):**
సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో వైసిపి నాయకులు అప్పుడే కుట్రలు మొదలు పెట్టారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ఇలాంటి వాటిని ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయన స్పష్టం చేశారు. సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. ముందుగా సీఎం చంద్రబాబు రానున్న హెలిప్యాడ్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సభా స్థలి వద్దకు వెళ్లి అక్కడ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, పొంగూరు నారాయణ, రాంప్రసాద్ రెడ్డి, కొల్లు రవీంద్ర, సవితమ్మ, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణిశ్రీ, పల్లె సింధూర రెడ్డి, ఏలూరి సాంబశివరావు, ఉగ్ర నరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ధర్మవరం ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, తో పాటు పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన ముఖ్య నాయకులు ఉన్నారు. సమావేశాన్ని ఎలా నిర్వహించాలి, జన సమీకరణ, సభకు వచ్చే వారికి ఆహారం, తాగునీరు, వీఐపీ భద్రత, పార్కింగ్ తదితర అంశాల గురించి చర్చించారు. ఆ తర్వాత సభ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. నిర్వాహకులకు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు.

**సభ ఎక్కడ విజయవంతం అవుతుందోనని .**
**. వైసీపీ నాయకుల్లో వణుకు పట్టుకుంది**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ ఎక్కడ విజయవంతం అవుతుందోనని వైసీపీ నాయకుల్లో వణుకు పట్టుకుందన్నారు. అందుకే దీనిపై అప్పుడే విష ప్రచారం మొదలు పెట్టారన్నారు. వీటిని మంత్రులు, ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నారన్నారు. ప్రజల్లో మాకు మరింత మంచి పేరు వస్తుందోనని భయం వారిలో కనిపిస్తోందన్నారు. పథకాలు అమలు చూసి వారు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అందుకే ఈ సభకు జనం రాకుండా అన్ని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లేని సమస్యలను ఉన్నట్టు చూపుతూ అలజడులు సృష్టిస్తున్నారన్నారు. ఎవరెన్ని చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఖచ్చితంగా ఈ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువ జనం వచ్చే అవకాశం ఉందని దగ్గుపాటి స్పష్టం చేశారు. ఇప్పటికే సభకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు వచ్చాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



# తాండూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఉపాధ్యాయులకు సన్మానం

## ఉపాధ్యాయులు భవితరాల నిర్మాతలు -క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప

**తాండూరు సెప్టెంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
ఉపాధ్యాయులు భవితరాల నిర్మాతలు అని తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప అన్నారు.
శనివారం తాండూరు మండలం లోని జినుగుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని తాండూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలలో భాగంగా ప్రతి సంవత్సరం క్లబ్ ద్వారా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది ఇందులో భాగంగా క్లబ్ అధ్యక్షులు శరణబసప్ప ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే
ఉపాధ్యాయులు నాగప్ప, ఉపాధ్యాయ శ్రీ సప్నకుమారి భాగ్యశ్రీ ,భానుప్రకాష్, నర్సింలు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు శరణు



మరియు సభ్యులు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పాలు అని, నైతిక విలువలు,, సమాజానికి ఉపయోగపడే గుణాలు నాటుతున్నారని కొనియాడారు. పిల్లల భవిష్యత్తు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పేర్కొన్నారు. మంచి సమాజ నిర్మాణానికి నైతిక విలువలతో కూడిన



విద్యను విద్యార్థులకు అందించాలని సూచించారు.
ఉపాధ్యాయులు భవితరాల నిర్మాతలు అని అన్నారు
ఈ కార్యక్రమంలోక్లబ్ ట్రెజరర్ గౌరీ శంకర్, మరియు సల్ల దామోదర్ జిల్లా చైర్మన్ బసవరాజ్, బసన్నప్ప, జయంత్ మరియు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోని కి భారీగా చేరికలు సుమారు 200 మంది

# కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు,మాజీ ఎంపీటీసీ దాము బిజెపి పార్టీ







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్**
బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు భవాని నరసింహాచారి మాజీ ఎంపీటీసీ దాము బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.శంకరంపేట్(అ) పట్టణంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మరియు నారాయణఖే నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక మోసం చేస్తుందని అలాగే స్థానికంగా ఎంపీ మరియు ఎమ్మెల్యే నియోజకవర్గనీ అభివృద్ధి చేస్తామని చెప్పి పదవులు పొంది అభివృద్ధి చేయకా పోగా మహిళలను అవమానిస్తున్నారని భావించి.ఈ నారాయణఖేడ్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తోనే అభివృద్ధి చెందుతుందని..
నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి,ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.చేరిన వారిలో హరి కిషన్, యాదగిరి, స్వరూప, రేఖ, విట్టల్, రోషి రెడ్డి, మల్లన్న, వీరితోపాటు వీరి అనుచరులు సుమారు 200 మంది మాజీ ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ రమేష్, కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యాదుల, పిఎసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కోణం అంజయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, మాజీ ఎంపీటీసీలు యాకూబ్, వెంకటేశం, మాజీ సర్పంచులు శంకరయ్య, శంకర్ గౌడ్, రవీందర్, అశోక్, ప్రకాష్, సుభాష్ నాయక్, నవీన్ గౌడ్, రాములు నాయక్, విట్టల్ గౌడ్, నరసింహులు సెట్, మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, మాణిక్ రెడ్డి,%ఙుఖఎం% డైరెక్టర్లు విజయ్, అశోక్, రాజా గౌడ్, నీలకంటి విట్టల్, సాయిలు, రామ్ రెడ్డి, భూమ్ రెడ్డి,రామ్ రెడ్డి, సాయి గోండ, చంద్రకాంత్ రావు పటేల్,సంగమేశ్,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు

**చరిత్రను వక్రీకరించే మతోన్మాదుల కుట్రలను తిప్పి కొట్టాలి**

**కష్టజీవులకు అండ ఎర్ర జెండా**

**ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్**
కొండాపూర్ మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూనాడు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిరంకుశ నిజాం రాజుకు జమీందారు జాకీర్దారులు దేశ్ ముకులు దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మకమైన వీర తెలంగాణ సాయి ధరైతంగా పోరాటం అని అన్నారు . ఈ పోరాటానికి కమ్యూనిస్టులు మాత్రమే వారసులు అని అన్నారు.. ఈ పోరాటంలో పాల్గొనకుండా ఈ పోరాటానికి సంబంధం లేని మతోన్మాదు చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు.ఈ పోరాటంలో వేలాది మంది అమరులైనారు. వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించడమే కమ్యూనిస్టు లక్ష్యం అన్నారు . కమ్యూనిస్టులు దున్నేవానికే భూమి కావాలని, దొరల, గాడిలను బద్దలు కొట్టి భూస్వాముల దోపిడీ పీడనకు, వెట్టి చాకిరికి - చిమర గీతం పాడుతూ రైతులను కూలీలను రైతులను కార్మికులను కష్టజీవులను ఒక తాటికి తీసుకొచ్చి ఉద్యమాలు నడిపింది ఎర్రజెండా అన్నారు ఆరుగాలం కష్టపడి పండించినటువంటి పంటను చేతికి వచ్చిన దశలో పన్నులు కట్టాలని పంటలు తీసుకొని వెళు తుంటే ప్రజలు కష్టజీవుల తరపున ఎదురు తిరిగి నిలబడి పోరాడింది ఎర్రజెండా దోపిడి రాజ్యాన్ని అహంకార దోపిడి ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ కుల, మతాలకతీతంగా అందరిని ఐక్యం చేసి 10 లక్షల ఎకరాల భూములు పంచిన ఎర్ర జెండా ఈ ఎర్రజెండా పోరాటాలలో 4,500 మంది కార్మికులు ప్రజలు రక్తతర్పణం గావించారని అన్నారు. సెప్టెంబర్ 10 వీరనారి ఐలమ్మ వర్ధంతి నుండి సెప్టెంబర్ 17 వరకు గ్రామాలలో జరిగే సభలను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం
పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య మండల కమిటీ సభ్యులు బి నరసింహ రెడ్డి బాబురావు ప్రవీణ్ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# మద్దతు ధరల కోసం ఆందోళన

## రోడ్డుపై బైఠాయించిన పొగాకు రైతులు

గుంటూరు, న్యాయం చేయాలనీ, పొగాకుకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం పొగాకు రైతులు ప్రత్తిపాడు నియోజకవర్గంలో వట్టి చెరుకూరు మండలం ఐదవ మైలు కొనుగోలు కేంద్రం వద్ద పాత మద్రాసు రోడ్డు పై ఎండలో బైఠాయించి నిరసన తెలిపారు. పొగాకును మద్దతు ధరలకు కొనడం లేదని, ఏవో కారణాలు చెబుతూ రిజక్ట్ చేస్తున్నారని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు చెక్కుల లోడుతో ఉన్న ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డుగా పెట్టి ఆందోళన తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న కొత్తగా వచ్చిన బెయర్ నీ మార్చాలని కోరారు. పొగాకు రైతులంతా కాకుమాను నుండి దూరాలనుండి వస్తున్నారనీ, ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. పొగాకు చెక్కులు చూసి ఇరవై చెక్కులు ఉంటే ఇరవై చెక్కులను కూడా రిజెక్ట్ చేస్తున్నారని చెప్పారు. కొంత మందికి ఆరు వేల రూపాయలను వేస్తున్నారని, బెయర్ని మార్చాలని కోరారు. పొగాకు గిట్టు-బాటు- ధర ఏమిటో ప్రభుత్వమే బోర్డులు పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పై రైతులు బైఠాయించడంతో సుమారు కిలో మీటరు దూరం రెండు వైపుల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు

## నేడు చంద్రగ్రహణంతో ఆలయం మూసివేత

తిరుమల :తిరుమలకు భక్తులు పోటెత్తారు. శనివారం వారాంతం కావడంతో భక్తుల రద్దీ బాగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు- భక్తులతో కిటకిటలాడాయి. బయట 4 కిమీ మేర భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి ఉన్నారు . ఉచిత సర్వ దర్శనం భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. -టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు 7 గంటల సమయం.... 300/ రూపాయల ప్రత్యేక దర్శనం భక్తులకు 5 గంటల సమయం పట్టింది. ఇక శుక్రవారం తిరుమల శ్రీవారిని 69 వేల 531 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 31 వేల 439 మంది భక్తులు తలనీలాలను సమర్పించుకున్నారు. సెప్టెంబర్ 5 వ తేది తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.49 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని టీ-టీ-డీ అధికారులు తెలిపారు. ఆదివారం చందగ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు ఆలయాన్ని 12గంటల పాటు- మూసివేయనున్నారు. ఆదివారంమధ్యాహ్నం 3.30 గంటల నుంచి సోమవారం ఉదయం ఆరు గంటల వరకూ స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించరు. ఆదివారం రోజున శ్రీవాణి టికెట్లను ఆన్ లైన్ లో తీసుకున్న భక్తులను మధ్యాహ్నం 1.30 గంటలకు దర్శనానికి అనుమతిస్తారు. సెప్టెంబర్ 7 ఆదివారం చందగ్రహణం కావడంతో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలను స్వీకరించడం లేదని, ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేశామని టీటీడీ అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

## : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్**
ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.కొండాపూర్ మండలం తోగార్పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన కలెక్టర్, నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు.



# షేక్ హుస్సేన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గణేష్ భక్తులకు ఉచిత త్రాగునీరు పంపిణీ





**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలో శనివారం జరిగిన వినాయక నిమజ్జన ఉత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన షేక్ హుస్సేన్ బ్రదర్స్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో శోభాయాత్రలో వెళ్లే భక్తులకు ఉచిత త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. త్రాగునీరు పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి నయీం, 21,వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యం డి.రిజ్వాన్ పాషా, కాంగ్రెస్ పార్టీ 20,వ వార్డు ఇన్చార్జ్ చిట్యాల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రహీం, వివిధ హోదా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 8 న నారాయణ ఖేడ్ కు రిపబ్లికన్ పార్టీ అప్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు డా గాలి వినోద్ కుమార్ రాక




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం లో ఈ నెల 8న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (%RPI%) ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రో. డా. గాలి వినోద్ కుమార్ హాజరవుతున్నట్లు ఉద్యమ నేత, న్యాయవాది అలిగే జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై బహుజన వర్గాలు బీసీ, ఎస్టీ, ఎస్సి, మత మైనారిటీ, పేద వర్గాల ప్రజల కు అధికారం లో వాటా కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాధికారం అంతిమ లక్ష్యమని, అధికారం లోకి రాని జాతులు అంతరించిపోతాయని రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ కి సిద్దపడాలని అన్నారు.ఈ సమావేశం లో ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

# ఎంపీ మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్



**చౌడేపల్లి 06 సెప్టెంబరు రిపబ్లిక్ న్యూస్**
పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి ఏసిబి కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా చౌడేపల్లి మండలవైకాపా నాయకులు మండల అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా, స్వీట్ పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ నడి బొడ్డున బాణాసంచా పేల్చి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి వారు మాట్లాడుతూ ప్రస్తుతం మధ్యంతర బెయిల్ వచ్చిందని, త్వరలో పూర్తి స్థాయిలో బెయిల్ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు,వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రుక్మిణమ్మ,సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి ,రఘురామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, శ్రీరాములు సరస్వతమ్మ ,భాగ్యవతి, మల్లీశ్వరి, నాయకులు నున్న భాస్కర, మంజునాథ్, పరికిదోన బాబు,శంకరప్ప, బ్యాంక్ రెడ్డప్ప, గిరిబాబు, కృష్ణప్ప, చలపతి నాయుడు, భాస్కర్ రెడ్డి, అల్తాఫ్, చెంగరెడ్డి ,హనుమంత్ రెడ్డి, సిమెంట్ మోహన్ బాబు, రెడ్డప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బోయకొండ ఆలయం మూసివేత



**చౌడేపల్లి 06 సెప్టెంబరు రిపబ్లిక్ న్యూస్** నేడు మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రముఖ శక్తి క్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయాన్ని పాక్షిక చంద్ర గ్రహణం కారణంగా మూసి వేస్తున్నట్లు ఆలయ ఉప కమిషనర్ ఏకాంబరం తెలియజేశారు. గంగమ్మ దర్శనం ఉదయం నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగుతుందని, గ్రహణం అనంతరం సోమవారం యధావిధిగా గ్రహణ దోష నివారణ పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని ఈవో ఏకాంబరం పేర్కొన్నారు.

# సంగారెడ్డి లో అధికారులతో సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి లోని జడ్పీ కార్యాలయం లో జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్షియల్ పాఠశాలల లో నిధులతో చేపట్టనున్న మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం లో జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్సియల్ పాఠశాలలలోని విద్యార్థుల హాస్టల్ నిర్వహణ కు అవసరమైన సదుపాయాల కల్పన , బెడ్స్ , కిచెన్ సామాగ్రి , టేబుల్స్ , ప్లేట్స్ , బుక్స్ , డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు , స్పోర్ట్స్ కిట్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పన పై %జూ=% నిధులతో జిల్లాలో చేపట్టే పనులపై నివేదిక ను సమర్పించాలని అధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహా దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఉన్న కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , రెసిడెన్సియల్ పాఠశాలలలోని విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ రంగం లోని స్కూల్స్ లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా , వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా.

# గురుకుల పార్ట్ టైం టీచర్లకు రెండు నెలల వేతనాలు చెల్లించాలి సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతి పత్రం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07రిపబ్లిక్ న్యూస్**
నారాయణ ఖేడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పార్ట్ టైం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి గత రెండు నెలలుగా వేతనాలు అందలేదు. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేతనాలు సకాలంలో రాకపోవడంతో అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తోందని, అప్పులు అడిగినా ఇచ్చేవారు లేరని వారు వాపోయారు. ఈ సమస్యను పరిష్కరించి, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ శనివారం సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతి పత్రం అందజేశారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన






**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదాలు నివారించాలని నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్ సబ్ డివిజన్ లో సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ముఖ్యమైన కూడళ్లలో, రద్దీ ప్రదేశాలలో, స్కూలు, కళాశాలలో, ఆటో స్టాండ్ ల వద్ద డ్రైవర్లకు విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు తగిన సూచనలు, సలహాలు చేయడమైనది. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు ప్రజల పట్ల మర్యాదగాపూర్వకంగా మెలగాలని, మహిళలు చిన్నపిల్లల ప్రయాణికులపట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిమితికి మించి ప్రజలను ఎక్కువ సంఖ్యలో ప్రమాదకరంగా తీసుకెళ్లకూడదని, ఆటోకు సంబంధించి ప్రతి ఒక్క రికార్డు కలిగి ఉండాలని, ముఖ్యంగా ఇన్సూరెన్స్, ఆర్ సి, ఆటో నడిపే వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్సు వంటివి అన్నీ కూడా అప్డేట్ లో కలిగి ఉండాలి. మైనర్లు వాహనాలు నడపరాదని, మోటర్ వెహికల్ పై త్రిబుల్ రైడింగ్ చేయరాదని, ప్రజలందరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ప్రస్తుతం అమలవుతున్న కొత్త మోటార్ వెహికల్ చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది.

## రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు : ఏ డి ఏ గిరీష్

**: నందికొట్కూరు డివిజన్ లో 300 మెట్రిక్ టన్నులు : రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాం**

**: కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలి : యూరియా కొరత లేకుండా చూస్తున్నాం**

**: నందికొట్కూరు ఏ డి ఏ గిరీష్**

**నందికొట్కూరు , సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్) :**



యూరియా స్టాక్ పరిశీలిస్తున్న ఏ డి ఏ గిరీష్, ఎస్ ఐ తిరుపాలు

రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని నందికొట్కూరు ఏ డి ఏ గిరీష్ పేర్కొన్నారు. నందికొట్కూరు డివిజన్ పరిధిలో ఉన్న పగిడ్యాల, జూపాడుబంగ్లా, నందికొట్కూరు, మిడుతూరు మండలాల్లోని గ్రామాల రైతు సేవ కేంద్రాల్లో 300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఏ డి ఏ గిరీష్ తెలిపారు. శనివారం జూపాడుబంగ్లా, పగిడ్యాల, నందికొట్కూరు మండలాల్లోని గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా అందుబాటులో ఉందని అయితే ఒక ఎకరానికి ఒక యూరియా బస్తా మాత్రమే వేసుకోవాలన్నారు. ఎక్కువ మోతాదులో వేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఇంకా యూరియా ప్రైవేట్ డీలర్ల కు కూడా వస్తుందని అన్నారు. ఎక్కడ అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టామని అవసరం ఉన్న ప్రతి రైతుకు రైతు సేవ కేంద్రాల్లో బయోమెట్రిక్ వేసి యూరియా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏ ఓ షేక్షావాలి , బ్రాహ్మణ కొట్కూర్ ఎస్ ఐ తిరుపాలు, గ్రామ వి ఆర్ ఓ లు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పోరంబోకు భూములను సాగు చేసుకుంటున్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ రైతులకు కేటాయించాలి

**: ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు తప్పెట ప్రసాద్**

**నందికొట్కూరు , సెప్టెంబర్ 06,( రిపబ్లిక్ న్యూస్):**



కాలువ గట్ల లు, కేసి కెనాల్, చెరువులకు సమీపం కలిగిన పోరంబోకు భూములు వ్యవసాయ యోగ్యం కానీ పొలాలు నేడు భూమి లేక సాగు చేసుకుంటున్న ఎస్సీ ఎస్టీ బీసీ రైతన్నలకు పట్టాలు మంజూరు చేసి భూమి కలిగిన రైతులుగా అధికారికంగా గుర్తించాలని ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు తప్పెట ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి నేటికీ సంవత్సరాలు గడుస్తున్న నేటికి ఎస్సీ ఎస్టీ బీసీ కుటుంబాలకు చెందిన ప్రజలు సెంటు భూమి భూమిలేని రైతులుగా చాలా మంది మిగిలి ఉండడం చాలా బాధాకరమని శనివారం పత్రిక ప్రకటనలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు తప్పెట ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు కుంటలు కేసు కాలువలను వాగులను ఆనుకొని దూరంగా ఉన్న భూములను పోరంబోకు భూములుగా రికార్డులో చేర్చి ఇప్పటికి వాటిని అలాగే కొనసాగిస్తున్నారని, నియోజవర్గంలో కొణిదల గ్రామంలో సుమారుగా వందల ఎకరాలు, కోడుమూరు నియోజకవర్గంలో సుమారు వందల ఎకరాల భూమి కలదని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ రైతులు తమకు భూమి లేక వ్యవసాయాన్ని సాధ్యం కానీ యోగ్యమైన భూములను నేడు వ్యవసాయ సాగుకు పనికి వచ్చేలా శ్రమించి సాగు చేసుకోవడం జరుగుతుందన్నారు. కానీ అలాంటి వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి హక్కు పత్రాలు పొందలేదని, అధికారికంగా భూమికి నోచుకోని కుటుంబ జీవనం సాగిస్తున్నారన్నారు. ఆయా గ్రామాలలో వ్యవసాయానికి సాగు చేయబడిన పోరంబోకు పొలాల సమాచారం సేకరించి అందులో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గానికి చెందిన ప్రజలు సాగులో ఉన్నట్లయితే ఆ భూములకు పట్టాలి ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా వ్యవసాయ సాగు యోగమైన పోరంబోకులను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ఎస్సీ ఎస్టీ బీసీ రైతుల కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## అక్రమ సంబంధం పెట్టుకుందనే కక్షతో హత్య చేశాడు : రూరల్ సీఐ సుబ్రమణ్యం

**నందికొట్కూరు , సెప్టెంబర్ 06, (రిపబ్లిక్ న్యూస్) :**




సుగాలి నాగమ్మ అనే మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందనే కక్షతోనే తన మరిది అయిన సుగాలి లోక నాయక్ హత్య చేశాడని నందికొట్కూరు రూరల్ సీఐ టి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. నందికొట్కూరు రూరల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం సీఐ సుబ్రహ్మణ్యం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగిడ్యాల మండలం ఘనపురం గ్రామానికి చెందిన సుగాలి నాగమ్మ కొన్ని రోజుల నుండి రైతుపల్లె గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పరచుకుని, ఊరిలో తన కుటుంబ పరువు తీస్తున్నదని, తన ప్రవర్తన మార్చుకోమని ఎన్నిసార్లు చెప్పినా, ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో తన వదినను చంపైనా సరే మా కుటుంబ పరువు కాపాడుకోవాలని తన మరిది అయిన సుగాలి లోక నాయక్ ఈ నెల 4 ఉదయం 7:30 గంటలకు ఒక ఇనుప రాడ్డు తీసుకొని తన వదిన ఇంటి దగ్గరికి పోయి ఆమెతో వాగ్వాదం పెట్టుకొనగా, అది చూసిన పిర్యాది చంద్ర నాయక్ ముద్దాయిని వారించే లోపు, వదినను చంపాలనే ఉద్దేశ్యంతో వెంట తీసుకెళ్ళిన ఇనుప రాడ్ తో వదిన తల కుడివైపు బలంగా కొట్టగా బలమైన రక్తం గాయం కలిగి ఇంటి ముందర ఉన్న పైపు పై బోర్లపడి అక్కడికక్కడే చనిపోయిందన్నారు. సుగాలి లోక నాయక్ పై ముచ్చుమర్రి పోలిస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని, తప్పించుకొని తిరుగుతున్న సుగాలి లోక నాయక్ ను శనివారం సాయంత్రం 4 : 30 గంటలకు దర్యాప్తు అధికారి అయిన నందికొట్కూరు రూరల్ సి.ఐ టి సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో కలిసి ఈస్ట్ ప్రాతకోట గ్రామంలోని కాటమయ్య స్వామి గుడి దగ్గర ముద్దాయిని అరెస్ట్ చేశామని, నేర సమయంలో ఉపయోగించిన ఇనుప రాడ్ ను స్వాదిన పరుచుకొని ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్ట్ కు పంపించామన్నారు.

# కళారాధనలో బాలల నృత్యార్చన.

**కళారాధన కళా సేవలు నంద్యాలకు గొప్ప వరం: రామచంద్రరావు - అలరించిన శాస్త్రీయ నృత్యాలు**

**ఉర్రూతలూగించి అలరించిన జానపద నృత్యాలు -చిన్నారుల పదఘట్టన లతో పులకించిన కళా వేదిక**

**శాస్త్రీయ, జానపద నృత్యాలలో పాల్గొన్న 200 మంది బాలలు.**



విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేస్తున్న వెదుర్ల రామచంద్రరావు, డాక్టర్ జి.రవి కృష్ణ.



శాస్త్రీయ నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు.

**నంద్యాల, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో జరుగుతున్న మాతృ భూమికి కళార్చన లో భాగంగా శనివారం స్థానిక ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్ లో సబ్ జూనియర్,జూనియర్,సీనియర్ విభాగాలలో శాస్త్రీయ,జానపద సోలో, బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు.కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ కళారాధన కళా సేవలు నంద్యాలకు గొప్ప వరం అన్నారు. నంద్యాల కళా వైభవాన్ని దేశవ్యాప్తం చేసిన ఘనత కళారాధన కు చెందుతుందన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ పాల్గొన్నారు.ఈ పోటీలకు విజయవాడకు చెందిన శ్రీమన్నారాయణ న్యాయ నిర్ణేత గా వ్యవహరించారు. రెండు వందల మంది పైగా నంద్యాల,ఆదోని ,కర్నూలు,అనంతపూర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన బాలల శాస్త్రీయ నృత్యాలు, జానపద నృత్యాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. సాంప్రదాయ శాస్త్రీయ నృత్య దుస్తులలో కూచిపూడి,భరతనాట్యం రీతులలో, చక్కటి హావభావాలతో, ముద్రలతో నృత్యాలు ప్రదర్శించి విశేష ప్రతిభ కనబరిచారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు 10 గంటల పాటు నిరవధికంగా కొనసాగిన నృత్య పోటీలు అధిక సంఖ్యలో హాజరైన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీలను కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్, కార్యాలయ కార్యదర్శులు మధు, వెంకటేశ్వర్లు, సూర్య , ఇస్మాయిల్ పర్యవేక్షించారు.

ఆది వారం ఆధునిక, దేశభక్తి నృత్య పోటీలు ఉంటాయి.: ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్లో ఆదివారం సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో ఆధునిక సోలో, బృంద నృత్యాలు ,సాయంత్రం దేశభక్తి బృంద నృత్య పోటీలు ఉంటాయి.

కళాభిమానులు ఈ నృత్య ప్రదర్శనలు తిలకించవలసిందిగా ఆహ్వానిస్తున్నాం.

## విజయవంతంగా కొనసాగుతున్న మధుమణి ఉచిత శస్త్ర చికిత్సల వైద్య శిబిరం

**మొదటి నాలుగు రోజులలో 75 శస్త్ర చికిత్సలు.**

**పేదలకు అత్యుత్తమ స్థాయి శస్త్ర చికిత్సలు చేసిన జాతీయస్థాయి లో ప్రఖ్యాత చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ దుబే, డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, డాక్టర్ సంజయ్ అగర్వాల్, డాక్టర్ అర్షద్ హుస్సేన్, డాక్టర్ పలని అప్పన్, డాక్టర్ నజండప్ప, డాక్టర్ విద్యాసాగర్,డాక్టర్ శ్రీపతి నాయుడు.**

**శస్త్ర చికిత్సలు చేసిన మధుమణి వైద్యులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ చిత్తలూరి మణిదీప్, డాక్టర్ రోహిత్, డాక్టర్ సురేఖ.**

**నంద్యాల, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ లో గత మంగళవారం ప్రారంభించబడిన 35 వ ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల శిబిరం విజయవంతంగా కొనసాగుతున్నది.మంగళవారం రోగులను ఎంపిక చేసుకుని అవసరమైన పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలకు సిద్ధం చేసి బుధవారం నుంచి రోజుకు 15 నుంచి 20 ఆపరేషన్ల చొప్పున చేస్తున్నారు. శని వారం సాయంత్రానికి 75 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు, ప్రముఖ చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ మధుసూధన్ రావు,డాక్టర్ మణిదీప్,డాక్టర్ రోహిత్ లతోపాటు దేశంలో వివిధ నగరాలకు చెందిన ప్రఖ్యాత చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ దుబే,




డాక్టర్ సంజయ్ అగర్వాల్, డాక్టర్ పలని అప్పన్, డాక్టర్ నజండప్ప,డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ,డాక్టర్ అర్షద్ హుస్సేన్,డాక్టర్ విద్యాసాగర్,డాక్టర్ శ్రీపతి నాయుడు మొత్తం 100 శస్త్ర చికిత్సలు ఉచితంగా ఈ శిబిరంలో చేయడం జరుగుతుంది. ఈ శస్త్ర చికిత్సలకు అవసరమైన అనస్థీషియాను ప్రముఖ మత్తుమందు వైద్యులు డాక్టర్. జి.రవి కృష్ణ, డాక్టర్.డి.మాధవి, డాక్టర్ వంశీ అందజేస్తున్నారు.

ప్రతిరోజు ఓపిడీలో 250 మంది రోగుల్ని పరీక్షించి అవసరమైన మందుల్ని ఉచితంగా వారం రోజులపాటు ఇస్తున్నారు.శస్త్ర చికిత్సలు, ఓ పి డి పరీక్షలు, మందులు అన్నీ కలిసి 50 లక్షల రూపాయల విలువ చేసే సేవలు ఈ శిబిరంలో నిరుపేదలకు అందజేస్తున్నామని మధుమణి ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్ తెలియజేశారు.శనివారం శస్త్ర చికిత్సలు చేసిన జాతీయ ముక్కు గొంతు సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ దూబే, సైంటిఫిక్ కమిటీ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ సంజయ్ అగర్వాల్ లను శాలువా పూలమాల పురస్కార జ్ఞాపికలతో సత్కరించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముట్టడి విజయవంతం..

**సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అధికారులు హామీ..**

**లేని పక్షంలో నిరాహార దీక్ష తప్పదని హెచ్చరిక..సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు**

**నందికొట్కూరు, సెప్టెంబర్ 06(రిపబ్లిక్ న్యూస్):** జూపాడు బంగ్లా మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, రాజకీయాలకు కతీతంగా అభివృద్ధి చేయాల్సిన ప్రజాప్రతినిధులే పనులకు అడ్డంకిగా మారారని ఆటంకంగా మారుతున్న ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో నిరాహార దీక్షకు దిగుతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు హెచ్చరించారు. శనివారం ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ జూపాడు బంగ్లా సర్వసభ్య సమావేశం జరుగుతున్న ఎంపీడీవో కార్యాలయం దగ్గర సీపీఐ ఆందోళనకు దిగింది.. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి శ్రీను అధ్యక్షత వహించారు. అధికారులు హామీ. జుపాడు బంగ్లా మండల ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, తక్షణమే సిసి రోడ్లు కి గ్రామ తీర్మాణాలు అమలుకు, గ్రామాల్లో మౌలిక



సదుపాయాల కల్పనకు, స్మశానం ఇళ్ల స్థలాల కల్పనకు, త్వరితగతిన కృషి చేస్తామని సిపిఐ నాయకులకు ఎంపీడీవో గోపి కృష్ణ తహసిల్దార్ చంద్ర శేఖర్ నాయక్ ఎంపీపీ సువర్ణమ్మ,ఎస్ ఐ మల్లికార్జున లు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.. ఈ



కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మక్బూల్ బాషా, మండల నాయకులు పుల్లన్న, నాగన్న,మనోహర్, రమణ, రాజు,అంజి,బాలమాసి,రాజు పోలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులకు మద్దతుగా వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే క్రాటసాని రాంభూపాల్ రెడ్డి ఎస్ వి మోహన్ రెడ్డి

**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 6,( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

శనివారం కర్నూలుమార్కెట్ యార్డ్ కు వచ్చిన రైతుల నుండి ఉల్లి కొనుగోలు చేయకుండా నిలిపివేయడంతో ఉల్లి రైతులు ఆగ్రహించి ధర్నాకు దిగారు.. రైతులకు మద్దతుగా వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు...కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ. రైతులు భారీగా ఉల్లి పంటను కర్నూలు మార్కెట్ యార్డ్ కు తీసుకొని వస్తే మార్కెట్లో ప్రస్తుతం ప్రకటించిన 1200 కు ఉల్లి కొనుగోలు చేయకుండా నిలిపివేయడంతో రైతులు మొత్తం ఏం చేయాలో తోషని పరిస్థితిలో కొత్త బస్టాండ్ నడిరోడ్డుపై ధర్నాకు ది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం మార్కెట్కు వచ్చిన ప్రతి ఉల్లి రైతు నుండి ఉల్లి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు...ప్రభుత్వం ప్రకటించిన 1200 కనీసం వారి కోత కూలీలు ట్రాన్స్పోర్ట్ ఖర్చులకు కూడా సరిపోవని అన్నారు...రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం గోరంగా వైఫల్యం



చెందిందని ఆరోపించారు..రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే మార్కెట్ వచ్చిన ప్రతి రైతు నుండి ఉల్లి మొత్తం కొనుగోలు చేయకపోతే మరి రోడ్డుపైనే కూర్చోవలసి వస్తుందని హెచ్చరించారు..మార్కెట్ యార్డ్ కార్యదర్శి జయలక్ష్మి , జాయింట్ కలెక్టర్ నవ్య రైతులు చేస్తున్న ధర్నా దగ్గరకు వచ్చి రైతుల తీసుకొచ్చిన ఉల్లి పంట మొత్తాన్ని రెండు రోజుల్లో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాలు ముగించారు...మార్కెట్ యార్డ్



కార్యదర్శి జయలక్ష్మి మరియు జాయింట్ కలెక్టర్ ఉల్లి రైతుల చేస్తున్న ధర్నా దగ్గరకు వచ్చి రైతులు తీసుకువచ్చిన పులి పంట మొత్తాన్ని రెండు రోజుల్లో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాలో ముగించారు...ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మీ పని తీరు అద్భుతం

## అనంత మిల్క్ బ్యాంక్ డైటీషియన్లు బోయ సాయిపల్లవి, రాజేశ్వరి, కౌన్సెలర్ రాధకు ప్రసంశలు

## సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత కితాబు

**అనంతపురం వైద్యం, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** విధి నిర్వహణలో మీ పని తీరు అద్భుతం. ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా సేవలు అందించండి అంటూ అనంత మిల్క్ బ్యాంక్ డైటీషియన్లు బోయ సాయిపల్లవి, రాయచూరు రాజేశ్వరి, కౌన్సెలర్ డా.రాధను ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్.ఎం.ఓ రామకృష్ణ, డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత అభినందించారు. ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో శనివారం జాతీయ పోషకాహార వారోత్సవాలలో భాగంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంత మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ నాయక్ అధ్యక్షత వహించారు. సందర్భంగా తల్లిపాల విశిష్టతతో పాటు గర్భిణులు, బాలింతలు, శిశువులు, ఎదిగే పిల్లలకు ఎటువంటి ఆహారం అందించాలనే అంశాలను డైటీషియన్లు సాయిపల్లవి, రాజేశ్వరి, రాధ వివరించారు. అందుబాటులో ఉండి చౌకగా లభించే పండ్లు, కూరగాయల సేకరణ, వాడకం గురించి విద్యార్థులకు తెలిపారు. అనంతలో మిల్క్ బ్యాంక్ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. మిల్క్ బ్యాంక్ కు రోజు రోజుకూ లభిస్తున్న ఆదరణ, మిగులు పాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన, వస్తున్న తల్లుల గురించి తెలియజేశారు.



సూపరింటెండెంట్, డిప్యూటీ ఆర్.ఎం.ఓ ల నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డైటీషియన్ బోయ సాయిపల్లవి



సూపరింటెండెంట్ , డిప్యూటీ ఆర్.ఎం.ఓ ల నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డా.రాధ

### మిల్క్ బ్యాంక్ విజయవంతంగా అమలుకు కారకులైన వారిని అభినందన

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలు లేని తల్లులు, శిశువుల ఇబ్బందులు, మిగులు పాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు అవగాహన కల్పిస్తున్న వారిని సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్.ఎం.ఓ రామకృష్ణ, డిప్యూటీ ఆర్.ఎం.ఓ గుజ్జుల హేమలత, మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ నాయక్ అభినందించారు. మిల్క్ బ్యాంక్ విజయవంతంగా అమలుకు కారకులైన సాయిపల్లవి, రాజేశ్వరి, రాధను అభినందించారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. అనంతరం వారికి ప్రశంసాపత్రాలు అందించారు. మిల్క్ బ్యాంక్ సుకన్య, ల్యాబ్ టెక్నీషియన్లు షాహిద్ ఖాన్, పూర్ణిమ, సైకియాట్రిక్ రవి, సిబ్బంది షాహిద, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్పోర్ట్ లో ఎంపి మిథున్ రెడ్డిని కలిసిన బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయ్యి మధ్యంతర బెయిల్ పై విడులైన రాజంపేట వైసీపీ ముఖ్య నేత ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని హైదరాబాద్ లోని ఎయిర్పోర్ట్ లో కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# రాష్ట్రస్థాయి సభను సమన్వయంతో విజయవంతం చేయండి






**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** ఈనెల 10న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక జిఎంఆర్ ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ వైపు ఉన్న ప్రాంతంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం రాష్ట్రస్థాయి సభ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ , స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వెనుకబడిన వర్గాల సంక్షేమం చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవితమ్మ,రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పి నారాయణ , ఎక్సైజ్ , గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు సంయుక్తంగా సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర



ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ , అహుడా ఛైర్మెన్ వరుణ్, రాష్ట్ర నాయకులు కే. రవీంద్ర(నాని), కిలారి రాజేష్, చిలక మధుసూదన్ రెడ్డి జనసేన జిల్లా అధ్యక్షులు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్, రాష్ట్ర మీడియా ప్రతినిధి బి. వి . వెంకట రాముడు తో పాటు పలువురు కూటమి ముఖ్య నాయకులతో కలిసి సమీక్షించి మాట్లాడుతూ సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఇబ్బందులు లేకుండా బాధ్యతా యుతంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పార్కింగ్, భోజన వసతి, వేదిక ఏర్పాటు, భద్రత, ట్రాఫిక్ సడలింపు చర్యలు, త్రాగునీటి సౌకర్యం ,నిరంతర విద్యుత్ సరఫరా ,పారిశుద్ధ్య పనులు తదితర మౌలిక వసతుల కల్పన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేయాలని మంత్రులు సభా కార్యక్రమాల నిర్వహణ బృందానికి సూచించారు. అనంతరం పత్రికా విలేకరులతో మంత్రులు మాట్లాడుతూ ఈ నెల 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం సమన్వయంతో విజయవంతం చేయండని పిలుపునిచ్చారు.

# మదనపల్లె జిల్లా,మెడికల్ కాలేజ్ పైన స్పష్టమైన ప్రకటన చేయాలి

## -ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ కు వినతిపత్రం అందజేసిన బహుజన సేన అధ్యక్షులు శ్రీ చందు



BAHUJANA SENA

Sri Chandu

# 3-169-13-150-4-15, Gowthami Nagar, Madanapalle - 517 325, Annamayya Dist., A.P.

Gmail: srichandunanu@gmail.com Cont.: 9550582703 - 6302348949



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 06:** ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ మదనపల్లె పర్యటన నేపథ్యంలో బహుజన సేన అధ్యక్షులు శ్రీ చందు ఆద్వర్యంలో మదనపల్లె జిల్లా,మెడికల్ కళాశాల పైన వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా శ్రీ చందు మాట్లాడుతూ మదనపల్లె జిల్లా త్వరత గతిన జిల్లా ఏర్పాటును చేయాలని,స్పష్టమైన ప్రభుత్వ అధికారిక ప్రకటన చేయాలని,మదనపల్లె మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు.బహుజన సేన బృందం కలిసి మెమోరాండం అందించారు.

# యూరియా అంశంలో రైతులు ఆందోళన పడవద్దు.

**మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**

**గత 2 రోజుల్లో జిల్లాలో దాదాపు 5200 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా.**

**రాబోయే వారంలో అందుబాటులోకి రానున్న మరో 4100 మెట్రిక్ టన్నుల యూరియా.**

**ప్రతిపక్షాల దుష్ప్రచారంతో క్షేత్రస్థాయిలో యూరియా సరఫరాపై రైతుల్లో ఆందోళన.**

**బ్లాక్ మార్కెట్, కృత్రిమ కొరతకు ఆస్కారం లేకుండా పగడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం.**



**నంద్యాల జిల్లా సెప్టెంబర్ 06:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా రైతులు యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. రైతులకు యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. యూరియా సరఫరా విషయంలో క్షేత్రస్థాయిలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో తాజాగా 5200 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లా వ్యాప్తంగా అన్ని మండల్లాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరిగింది.. కావున రైతులకు అసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అదే సమయంలో రాబోయే వారం రోజుల్లో మరో 4100 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రాబోతుందని.. కాబట్టి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారంతో రైతుల్లో క్షేత్రస్థాయిలో తీవ్ర ఆందోళన నెలకొందని, కాబట్టి వ్యవసాయ శాఖ అధికారులు మరింత సమర్థవంతంగా యూరియా సరఫరా చేపట్టాలని సూచించారు. అదే సమయంలో క్షేత్రస్థాయిలో యూరియాకు సంబంధించి బ్లాక్ మార్కెట్ కు ఆస్కారం లేకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కూడా కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రైతులు సైతం అవసరమైన మేరకే యూరియాను కొనుగోలు చేయాలని, అవసరానికి మించి కొనుగోలు చేస్తే, అది అంతిమంగా కృత్రిమ కొరతకు దారితీయడంతో, మిగిలిన రైతులు ఇబ్బంది పడే పరిస్థితులు తలెత్తుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తోందన్నారు.. జిల్లా స్థాయిలో కూడా రాబోయే రోజుల్లో రైతులకు ఎంతమేరకు యూరియా అవసరమనే విషయంలో ఒక నిర్ధిష్ట ప్రణాళికతో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లి, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన మొత్తంలో యూరియాను సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.. గత 2 రోజులుగా యూరియా సరఫరా పెరగడంతో, జిల్లా వ్యాప్తంగా రైతులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రన్న భీమా పథకం అమలుకు ముఖ్యమంత్రికి విన్నవించాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కి వినతి



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జరిగిన "సూపర్ సిక్స్ సూపర్ హిట్" సభ కు సన్నాహక సభలో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "చంద్రన్న భీమా పథకం" అమలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి జిల్లా టీడీపీ మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి. బాబా ఫక్రుద్దీన్ వలి, జిల్లా టీడీపీ బీసీ నేత గోవర్ధన్ రాజు, టీడీపీ యువ నాయకులు సుధా, నరేష్, తదితరులు వినతిపత్రం అందజేశారు. చంద్రన్న భీమా అమలుగాకపోవడంతో పేద వితంతు మహిళా కుటుంబాల బాధను వ్యక్తంచేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే శ్రావణిశ్రీ స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళుతానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి కూడా వినతిపత్రం పంపినట్లు బాబా ఫక్రుద్దీన్ వలి తెలిపారు.

# నదిలోకి దూకి యువతి ఆత్మహత్య

**అనకాపల్లి, సెప్టెంబర్ 06:** మునగపాక మండలం ఉమ్మలాడ వద్ద దారుణ ఘటన చోటు-చేసుకుంది. శారదా నది వంతెనపై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతి శారదా నదిలో దూకడాన్ని గమనించిన వాహన దారుడు పోలీసులకు కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లు- తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. శారదా నది వంతెనపై ఉన్న యువతి ఫోను, చెప్పులు ఆధారంగా మృతురాలు కీర్తిగా గుర్తించినట్లు- పోలీసులు తెలిపారు. అనకాపల్లిలో భారీ గణపతి ఏర్పాటు- చేసిన ఉత్సవ కమిటీ-కి చెందిన నిర్వహుకుడి కుమార్తెగా పేర్కొన్నారు. అయితే యువతి బలవన్మరణానికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు.